


# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 7 సంచిక : 284 బుధవారం 16- 09 - 2026 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢీల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్









# దేశ 'పాలనలో' దరిద్రాలు..!

## హమారా ప్రసాద్ రాసుకున్న కాగితాలను బయటపెట్టాలి

- పేదోడి పొట్ట కొడుతున్న కేంద్ర ప్రభుత్వం.
- పురాతన పద్ధతులు ఆచరించమంటూ ప్రజల్ని చిత్రహింసలు పెడుతున్నారు.
- మేధావుల మెదడు తుప్పు పట్టింది ఎనుకటి ఆచాలాలను తపిస్తున్నారు.
- వందేమాతరం గేయం సరిగ్గా పాడరానోల్లు దేశనాయకులయ్యారు.
- భారతదేశం ఎవడి అబ్బ సొత్తు కాదు 140 కోట్ల ప్రజలది.
- ప్రజా వ్యతిరేకులైన నాయకులు నామరూపం లేకుండా పోతారు.
- పేదలను దళితులను కక్ష కడితే పాదరక్షలతో దేహ శుద్ధి చేస్తారు.
- పీఎం రిలీఫ్ ఫండ్ నిధులని ఎటుపోయినట్టు.
- దేశానికి పట్టిన దరిద్రాన్ని శభాష్ అంటున్న మేధావులు.
- దేశంలో అట్లా రాష్ట్రాల్లో ఇట్లా ఎక్కడ చూసిన పేదల బతుకులపై పెత్తనాలే.
- డాక్టర్ బరిగెల శివ.



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దేశాన్ని సమర్ధవంతంగా పాలించలేకనే ప్రజల మధ్య వైరుధ్యాలతో కూడిన కల్లోలాలను సృష్టిస్తున్నారని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు.దేశ పాలనను ఏకంగా 18వ శతాబ్దానికి 19వ శతాబ్దంలోనికి నెట్టివేసి దేశ వనరులను దేశ ఆర్థిక సంపాదనను దోచుకుంటూ కాలయాపన చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.దేశ ప్రధానికి పీఎం రిలీఫ్ ఫండ్ అనే ప్రైవేటు సంస్థను పెట్టుకునే దిగజారుడు సాంస్కృతికి దేశ పాలన చేరిపోయిందని మండిపడ్డారు.ఐదు సంవత్సరాల కాలంలో ఏకంగా మూడుసార్లు పేపర్ లీకేజీలు కావడం పట్ల దేశ యువత తీవ్రంగా మండిపడుతున్నారని హెచ్చరించారు.బిజెపి పాలనపై ధర్నాలకు దిగుతున్న విద్యార్థి నాయకులను దిమాక్ నక్సల్స్ అంటూ సంబోధించడం దేశ ప్రధాని మతి భ్రమించిన మాటలాగా భావించాల్సి ఉందన్నారు.జంజీ ఉద్యమానికి నిధులు ఎక్కడి నుండి వచ్చాయంటూ ప్రశ్నిస్తున్న వ్యక్తులందరికీ పీఎం రిలీఫ్ ఫండ్ ప్రైవేట్ సంస్థ ఏర్పాటు చేసుకున్న ఖాతాలోకెళ్లి నిధులు సమకూర్చబడి నాయంటూ ఎద్దేవచేశారు.12 సంవత్సరాలుగా దేశంలో జరిగిన అభివృద్ధిని తెలుపమంటే ఏ ఒక్కడు స్పందించడం లేదన్నారు.దోచుకున్నోనికి దోచుకున్నంత అనే మూడు సామెత ప్రకారం దేశంలో అవినీతిపరులే రాజ్యాధికారులై రాజ్య మేలుతున్నారని మండిపడ్డారు.దేశంలో ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగులు అధికారంలో ఉండుకుంటూ కేంద్ర ప్రభుత్వానికి భజన పరులై ఆర్ఎస్ఎస్ ముసుగులో కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ సమకూర్చుకుంటున్న వేల కోట్ల నిధులను రాబట్టుకుంటూ వ్యక్తిగతంగా కుబేరుల సంస్థల్లో చేరిపోతూ అక్రమంగా ఆస్తులు సంపాదించుకుంటూనే పేద ప్రజల ఉసురు పోసుకుంటున్నారని అందులో భాగంగానే లెక్కలేనన్ని ఫేక్ సోషల్ మీడియా గ్రూపులను తయారు చేస్తూ సామాన్య ప్రజలపై విషం గక్కుతున్నారని అన్నారు.ప్రధానిని ప్రశ్నించే దమ్ము లేని వెధవలంతా దేశంలోని పేద ప్రజలపై పెత్తనం చేస్తున్నారని హెచ్చరించారు.నిజాయితీగా ప్రశ్నిస్తున్న ప్రజాస్వామ్య వాదులను ప్రభుత్వ వ్యతిరేక శక్తులుగా పరిగణిస్తూ ప్రభుత్వ మోసాలను ప్రభుత్వ వ్యతిరేక పనులను ప్రభుత్వ అవినీతిని ప్రభుత్వాల పరిధిలో నాయకుల అసాంఘిక కార్యకారపాలను వివిధ రకాల పద్ధతులను మెచ్చుకుంటూ అభిమానాన్ని కనపరిచే వ్యక్తులందరూ ఒక్కసారిగా నిజాయితీపరులైపోతున్నారని నిలదీశారు.

**పద్ధతి తప్పిన పాలనకు కారకులెవరు.**

దేశంలో కారణం లేకుండా పెరిగిపోతున్న నిత్యవసరాల ధరల వల్ల అత్యధికంగా నష్టపోతున్నది పేద ప్రజలను తెలిసినప్పటికిని ప్రభుత్వాలకు పేద ప్రజలపై కనీసం కనికరం లేకుండా పోవడం దుర్మార్గమన్నారు.దేశంలో దారి తప్పుతున్న పాలనలో భాగంగా మొదట న్యాయస్థానాలను గుప్పిట్లో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వానికి అనుకూలమైన చట్టాలను రూపొందించుకుంటూ వాటిని అమలుపరచుకుంటూ దేశ ప్రజలను తీవ్రంగా మోసగిస్తున్నారని అదే తరీఖులో జాతీయ ఎన్నికల సంస్థను గుప్పిట్లో పెట్టుకొని ఎలక్ట్రానిక్ మిషన్స్ లాబీయింగ్ తో దేశంలో జరుగుతున్న ఎన్నికల విధానాలను శాసిస్తున్నారని ఇంతటి తీవ్ర వ్యతిరేకతలో సైతం ప్రతి చోట బిజెపి పార్టీ గెలుపొందడానికి జాతీయ ఎన్నికల సంస్థ ప్రభుత్వానికి వెన్నుదండగా నిలుస్తూ సహకరిస్తుందన్నమాట దేశ ప్రజలందరూ గగ్గోలు పెడుతూ మొత్తుకుంటున్నారన్నారు.మూడో పద్ధతిలో భాగంగా ఎన్నికల్లో గెలుపొందాక ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఉన్నత, అత్యున్నత న్యాయస్థానంలో నమోదు చేయ బడుతున్న కేసులు ఎన్నికల నిర్వహణ వ్యతిరేక విధానాల పట్ల న్యాయం కోసం న్యాయ పోరాటాలు జరుగుతుండగా ఒక్కసారిగా ఎన్నికలకు సంబంధించిన ఆధారాలన్నీ మాయమైపోతున్నాయని కాల్చివేయబడుతున్నాయని ఈ విధంగా మూడు పద్ధతులలో దేశాన్ని నాశనం చేస్తున్నారని దేశ ప్రజలు ప్రతి సందర్భంలో గుర్తిస్తున్నారని హెచ్చరించారు.దేశంలో పద్ధతి తప్పుతున్న పాలనకు కేంద్ర ప్రభుత్వ పెద్దలే కారణమని తెలిసినప్పటికిని వాళ్ల ఆగడాలను కప్పిపుచ్చుకోవడం కోసం కరుడుగట్టిన మతం ముసుగు రాజకీయాలను ప్రేరేపిస్తూ దేశ ప్రజలను అత్యంత హీనమైన దరిద్రంలోనికి నెట్టివేస్తున్నారని మండిపడ్డారు.దేశంలో ఏ ధర్మాన్ని ఏ పద్ధతిని ఏ మతాన్ని ఏ న్యాయాన్ని ఏ ఎన్నికల విధానాన్ని ఏ చట్టాలను ఏ న్యాయస్థానాలను పాటించాలో రాజకీయ నాయకులకే తెలియడం లేదని అలాంటప్పుడు దేశ ప్రజలకు ఏ విధంగా అర్థమవుతుందంటూ సూటిగా నిలదీశారు.ప్రజలను ఓట్ల కోసం వాడుకుంటూ దేశ సంపదను నాయకుల స్థాయికి మించి దోచుకుంటున్నారని దేశంలో నెలకొల్పబడిన ఆర్థిక అసమానతలు స్పష్టం చేస్తున్నాయన్నారు.ఇంకొంతకాలం తర్వాత దేవుళ్లకు కూడా కులాలను మతాలను అంటగట్టి రాజకీయాలకు వాడుకునే దుర్భలమైన పరిస్థితులు తీసుకువచ్చే ప్రమాదం ఉందని దేశ ప్రజలను అప్రమత్తం చేశారు.దేశ యువత దేశ రక్షణను పూర్తి బాధ్యతగా తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి చుక్కలు చూపిస్తున్నారని వారిని సమాధానపరిచే సత్తా లేక అడ్డుధార రాజకీయాలను ప్రయోగిస్తూ దాడులను ప్రేరేపిస్తూ విద్యార్థుల జీవితాలను చిందరవందర చేస్తున్నారని హెచ్చరించారు.విద్యార్థులకు సమాధానం చెప్పలేక ప్రజలను అభివృద్ధి పరచలేక దేశానికి రక్షణ కల్పించలేక దుర్బలమైన పరిస్థితులను దేశవ్యాప్తంగా అమలుపరచుకుంటూ బిజెపి అనుబంధం వ్యక్తులతో మేధావుల రూపంలో సోషల్ మీడియాలో కార్యకర్తల రూపంలో సామాన్యులపై కక్షలతో కూడిన దాడులు చేయిస్తూ దానినే దేశ అభివృద్ధి అంటూ ప్రచారం చేసుకుంటున్నారని తీవ్రంగా హెచ్చరించారు.లక్ష ప్రభుత్వ పాఠశాలలు మూసివేయబడడం దేశంలో విద్య, వైద్యం, ఉద్యోగం, నామరూపం లేకుండా చేయడం కేంద్ర ప్రభుత్వం నిరంకుశ పాలనలో ప్రధానమైనవిగా చెప్పుకోవచ్చు అని గుర్తు చేశారు.దేశ ఆర్థిక సంపదను లెక్కలేనంతగా దారి మళ్లిస్తూ ప్రజాధనాన్ని ప్రభుత్వ ధనాన్ని ప్రైవేటు రంగాల రూపంలో అభివృద్ధికి వాడుకుంటూ దేశ సంపదను గణనీయంగా దోచుకుంటున్నారని గుర్తు చేశారు.కేవలం కొన్ని వర్గాలనే ఆదుకుంటాం బిజెపి అనుబంధ సంస్థలకే మేలు చేస్తామంటే 140 కోట్ల దేశ ప్రజలు ఎటు పోవాలంటే సూటిగా నిలదీశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచిపోయి దేశాన్ని దోచుకుంటున్నారంటూ మండిపడ్డారు. ఎన్నికల ముందు భారత రాజ్యాంగాన్ని నా కంఠంలో ప్రాణం ఉండగా ఎలాంటి ప్రమాదానికి లోను కానివ్వనని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పాదాభివందనం చేస్తూ ప్రమాణం చేసిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రస్తుతం దేశంలో ఎలాంటి విధాన పరమైన పరిపాలనను అవలంబిస్తున్నారో దేశ ప్రజలు గమనించాలన్నారు.స్వయంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాముని అవతారం ఎత్తి దేశ ప్రజలచే దేవుడని మొక్కించుకుంటు న్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.బ్రతికున్న వ్యక్తి దేవుడైనప్పుడు దేవుని రూపంలో ఉన్న మానవుడు మనుషులకు మేలు చేయాలి కానీ కీడు చేయడం దాడులు చేయించడం ప్రాణాలు తీయడం ప్రజల్ని మోసం చేయడం, లెక్కలేనన్ని అబద్ధాలు ఆడడం, ప్రజలకు ఇచ్చిన హామీలను గాల్లో కలిపేయడం లక్షల కోట్ల రూపాయలను దుబారాగా తన అనుకూల వర్గాలకు కట్టబెట్టడం దేశాన్ని మొత్తం ప్రైవేట్ రంగం చేయడం ఎంత సిగ్గుకరం అంటూ సూటిగా నిలదీశారు.

**కల్పితరాతలకు "కళ్లెం"వెయ్యకపోతే ఖబర్దార్.**

2024 లో బిజెపి ప్రభుత్వం మూడోసారి కేంద్రంలో గెలిచాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత... మిగతా 2లో



## గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలే లక్ష్యం

- ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సెప్టెంబర్ 19న కోదాడలో మెగా జాబ్ మేళా.. భారీగా ఉద్యోగ అవకాశాలు

సూర్యాపేట, 15 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)


గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత ఏడాది అక్టోబర్‌లో హుజూర్‌నగర్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు భారీ స్పందన లభించిందని, సుమారు 3,500 మంది విద్యావంతులైన యువతకు ఉద్యోగ ఆఫర్ లెటర్లు అందజేసినట్లు మంత్రి తెలిపారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది సెప్టెంబర్ 19న కోదాడలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జాబ్ మేళాపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని అధికారులను మంత్రి.. మిగతా 2లో

## తెలంగాణ అభివృద్ధిలో ఆగా ఖాన్ ఫౌండేషన్ మరింత సహకరించాలి

-విద్య, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పనిచేద్దాం : సీఎం రేవంత్ రెడ్డి

హైద్రాబాద్, 15 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్య, పర్యాటక, వైద్య రంగాల అభివృద్ధికి ఫౌండేషన్‌తో కలిసి పనిచేయాలని కోరారు. భారత పర్యటనలో ఉన్న ఆగా ఖాన్ ఫౌండేషన్ చైర్మన్ హిజ్ హైనెస్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్–వి హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ముఖ్యమంత్రి ఆయనతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో ఆగా ఖాన్ ఫౌం డేషన్ ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి, వారసత్వ పరిరక్షణ కార్యక్రమాలను సీఎం గుర్తుచేశారు. ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై తెలంగాణ ప్రభుత్వానికి అత్యంత గౌరవం ఉందని, హైదరా బాద్‌తో ఆగా ఖాన్ కుటుంబానికి ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేశారు. తెలంగాణ వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొంటూ, ఫౌండేషన్ సహకారంతో శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించడంతో పాటు హైదరాబాద్‌లోని కుతుబ్ షాహీ సమాధుల పునరుద్ధరణ చేపట్టిన విషయాన్ని వివరించారు. హైదరాబాద్ నగర పునర్నిర్మాణంలో భాగంగా చేపడుతున్న మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై రూపొందించిన ప్రణాళికలను ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్–వికు ముఖ్యమంత్రి వివరించారు. మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేసి నైట్ ఎకానమీ కార్యకలాపాలకు అనుకూలంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. మూసీ పరివాహక



ప్రాంతంలోని చారిత్రక సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకరించాలని కోరారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని చారిత్రక వారసత్వ సంపదగా పరిరక్షించి పునరుద్ధరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సీఎం వివరించారు. ఇదే సందర్భంగా డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్–ఎను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సదస్సుకు 100కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంపై ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్–ఎ ఆసక్తి కనబరిచి దాని ప్రాధాన్యతను అడిగి తెలుసుకున్నారు. దీనిపై సీఎం స్పందిస్తూ సుమారు 30 వేల ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, అంతర్జాతీయ విమానాశ్రయానికి సుమారు 20.. మిగతా 3లో



## సుప్రీంలో తెలంగాణ ప్రభుత్వానికి షాక్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15, (జై భీమ్ న్యూస్) :

శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో షాక్ తగిలింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై సుప్రీంకోర్టులో (మంగళవారం) విచారణ జరిగింది. ఈ కన్‌స్ట్రక్షన్‌కి వ్యతిరేకంగా తెలంగాణ సర్కార్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రాష్ట్ర హైకోర్టు తీర్పును సకాలంలో సవాలు చేయలేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.తగిన సమయంలో కౌంటర్ దాఖలు చేయకపోవడంతో విచారణకు తీసుకోలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం డిస్మిస్ చేసింది. గతంలో ఇదే కేసులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా
బుధవారం 16- 09- 2026 www.jaibheemtv.com


## గ్రామీణ నిరుద్యోగ యువతకు
# ఉద్యోగ అవకాశాలే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు. ప్రతి గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, పోలీ సు అధికారులు తమ పరిధిలోని నిరుద్యోగ యువతను గుర్తించి, జాబ్ మేళాకు హాజరయ్యేలా అవగాహన కల్పించి ప్రోత్సహించాలని సూచించారు. గ్రామాల్లో టామ్ టామ్ ద్వారా కూడా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా విద్యాసంస్థల ప్రతినిధులు తమ కళాశాలల్లో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులతో పాటు గతంలో చదువుకున్న యువతకు కూడా జాబ్ మేళా వివరాలను తెలియజేయాలని మంత్రి కోరారు. అర్హత కలిగిన యువతతో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించి, సెప్టెంబర్ 19న కోదాడలో జరిగే మెగా జాబ్ మేళాకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పరిశ్రమలు పెద్ద సంఖ్యలో పాల్గొని, వీలైనంత ఎక్కువ మంది యువతకు ఉద్యోగాలు కల్పించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూడు జిల్లాల జిల్లా పరిశ్రమల అధికారులు, జిల్లా కార్మిక శాఖ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి జాబ్ మేళాను విజయవంతం చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు స్థానికంగానే మెరుగైన ఉద్యోగ అవకాశాలు అందించాలనే దృఢ సంకల్పంతో ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యాసంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# దేశ 'పాలనలో' దరిద్రాలు.

మొదటి పేజీ తరువాయి

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం అంటూ ఒక్కసారిగా తన గళం విప్పడం దేశమంతా సనాతన ధర్మం ముసుగును ధరించి దాడులకు పాల్పడుతున్నారని అదే సందర్భంలో దేశంలో ఇతర మతస్తులపై ఇతర కులస్తులపై విపరీతమైన దాడులకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. హమారా ప్రసాద్ అనే వ్యక్తి స్వయంగా ఇంటర్వ్యూలలో కూర్చుంటూ చట్టాలను న్యాయస్థానాలను లెక్కలోనికి తీసుకోమంటూ తమపై వ్యతిరేకంగా మాట్లాడే వ్యక్తులను భౌతికంగా దాడులు చేస్తామంటూ హెచ్చరించడం వెనకాల సనాతనిస్టుల ప్రోత్బలం ఎక్కువగా ఉందని తెలుగు ప్రజలు తీవ్రమైన అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు.సనాతన ధర్మ సిద్ధాంతాలను ఆచరించే వ్యక్తులు ఎంతమంది ఉన్నారో వాళ్లంతా నిజాయితీగా సనాతన ధర్మాన్ని పాటిస్తున్నారో లేదో వాళ్ళు నమ్మే భగవంతులపై వాళ్ళ కుటుంబ సభ్యులపై,వాళ్ల మనస్సాక్షిపై ప్రమాణాలు చేసుకొని నిజాయితీని కనపరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఇతర వ్యక్తుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా రాజ్యాంగపరమైన హక్కులను కాలరాస్తూ ప్రజాస్వామ్య విలువలను లెక్కచేయకుండా చట్టాలను న్యాయస్థానాలను ఉపక్రమిస్తూ ఇతర మతస్తులపై దాడులు చేయడం, వాళ్ళ మందిరాలను కూల్చివేయడం అలాంటి దుర్మార్గమైన పనులకు ప్రభుత్వాల సహకారాన్ని తీసుకోవడం దేశంలో ఎంతటి దరిద్రమైన పరిపాలన నడుస్తుందో దేశ ప్రజలు ఒక్కసారిగా మేలుకోవాలని పిలుపునిచ్చారు.కల్పిత నాయకుడు అంటూ హమారా ప్రసాద్ అనే వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రను వక్రీకరిస్తూ పుస్తకం రాయడమే కాకుండా ఈనెల 18వ తేదీన విడుదల చేస్తానంటూ బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఉన్నత అధికారులు పోలీసు వ్యవస్థలు ఏం చేస్తున్నాయి అంటూ సూటిగా ప్రశ్నించారు.నాలుగు సంవత్సరాలుగా సమాచారాన్ని సేకరించుకుంటూ లిఖితపూర్వకంగా తెల్ల కాగితాలపై రాసుకుంటూ పుస్తకాన్ని తయారు చేసుకున్నానని ప్రమాణ పూర్వకంగా చెప్తున్న హమారా ప్రసాద్ తను లిఖితపూర్వకంగా రాసుకున్న పేపర్లను వాటి ఆధారాలతో కూడిన అంశాలను తన ఫేస్బుక్ ట్విట్టర్ ఇన్స్టా అకౌంట్స్ ద్వారా దేశ ప్రజలకు బహిర్గతం చేయాలని గుర్తు చేశారు.పుస్తకాలు రాసుకునే స్వేచ్ఛ ఎవరికైనా ఉంటుంది కానీ కల్పిత నాయకుడు అంటూ కల్పితాలు రాయడం తదుపరి ప్రజాస్వామ్యంపై మేకపోతు గాంభీర్యం ప్రదర్శించడం సవాళ్లు విసిరడం అగ్రవర్ణాల కుట్రలో భాగమేనన్నారు.వాటన్నింటిని ప్రభుత్వాలు కూడా మందలీయకుండా మౌనాన్ని ప్రదర్శించడం భారత రాజ్యాంగం పై తీవ్రమైన కుట్ర జరుగుతుందని గుర్తు చేశారు.కల్పిత నాయకుడు అంటూ సంబోధిస్తున్న హమారా ప్రసాదును దేశద్రోహిగా పరిగణించే విధంగా ప్రజాస్వామ్య విధానంలో ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ వాదులను దేశ ప్రజలను కోరారు.భారత రాజ్యాంగ నిర్మాణానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి లేదని విమర్శలు చేస్తున్న వెధవలంతా అంబేద్కర్ పేద ప్రజల కొరకు అణగారిన వర్గాల కొరకు వాళ్ల రక్షణ కొరకు వాళ్ల జీవన విధానం మెరుగుపడడం కొరకు రచించిన పుస్తకాలను చూసిన సిగ్గు తెచ్చుకోవాలని హెచ్చరించారు.దేశవ్యాప్తంగా 90 కోట్ల మంది ప్రజలు కార్మికులుగా పనిచేస్తుండగా వాళ్లందరికీ సరైన హక్కులతో కూడిన చట్ట సవరణను 1942లోనే రచించిన అంత గొప్ప మేధావిని కించపరచడం ప్రపంచ దేశాలను అగౌరవపరచడమేనని మందలించారు.భారత రాజ్యాంగం హిందూ ధర్మానికి వ్యతిరేకంగా ఉందని బాహాటంగా అల్లర్లకు దిగుతున్న మేధావులంతా భారత రాజ్యాంగం అంబేద్కర్ రచించలేదని ప్రచారం చేస్తున్నప్పుడు హిందూ ధర్మంపై రాజ్యాంగంలో లిఖించబడిన అంశాలపై కమిటీ సభ్యుల సంతకాలు ఎందుకున్నాయో గుర్తించలేకపోవడం సిగ్గుకరమన్నారు.అయోధ్య రామాలయంలో దేవుని సొమ్మును దొంగలిస్తున్న దొంగలంతా బిజెపిలో ప్రముఖ స్థానంలో ఉన్న వ్యక్తులేనట్లు ఏకంగా సిబిఐ తమ నివేదికలో తెలియజేసినప్పుడు దేశ ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం దిక్కుమాలిన రాజకీయాలకు పాల్పడడం ఎంతవరకు కరెక్ట్ అంటూ సూటిగా నిలదీశారు.హిందూ ధర్మం ముసుగులో అణగారిన వర్గాలపై దాడులు చేస్తున్న వెధవలంతా దేశవ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ కోటాను ప్రవేశపెట్టి షెడ్యూల్ కులాల కన్నా అధ్వానమైన రిజర్వేషన్లను అనుభవిస్తున్న సన్నాసులను ఎందుకు ప్రశ్నిస్తలేరంటూ సూటిగా అడిగారు.ఉన్నోడు పోయి ఉన్నోడికి పెట్టినట్లు లేనోడు పోయి ఉన్నోడి పక్షాన చేరినట్లు మతం ముసుగులో వేలకోట్ల రూపాయలను వెనకేసుకుంటూ దేశ సమగ్రతను దెబ్బతీయడం కోసమే తీవ్రంగా కుట్రలు పన్నడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు.హమారా ప్రసాద్ లాంటి వ్యక్తి కోట్ల ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నప్పుడు ప్రభుత్వాలకు పట్టింపు ఉండదా అంటూ సూటిగా నిలదీశారు. ఏఐ సహాయంతో కల్పితలను సృష్టించుకుంటూ వాటన్నిటిని ఫేక్ అకౌంట్స్ తో సోషల్ మీడియాలలో పోస్ట్ చేయడమే కాకుండా చదువురాని వ్యక్తులను మాత్రం అత్యంత గొప్పోల్లుగా ఏకంగా దేవుళ్ళుగా ప్రచారం చేసుకునే నీచాతి నీచమైన సంస్కృతిని పెంచి పోషించే వాళ్ళు దేశ పరిధిలోనైనా ప్రతి రాష్ట్ర పరిధిలోనైనా చట్టాలకు న్యాయస్థానాలకు పోలీసు వ్యవస్థలకు ప్రభుత్వ ఆంక్షలు లోబడి జీవించాలనేది పూర్తిగా మర్చిపోయి వాటితో సంబంధం లేకుండా ఇతరుల జీవితాలను మతాల ముసుగులో బుగ్గిపాలు చేస్తామంటే సహించే ప్రసక్తి లేదంటూ హెచ్చరించారు.తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉన్నపాటుగా అప్రమత్తం కావాలని పార్టీలకతీతంగా జాతులకు అతీతంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రపై కచరరాతలతో కారుకూతలతో రెచ్చిపోతున్న వ్యక్తులకు సరైన పద్ధతిలో సమాధానం చెప్పాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కల్పిత రచయిత హమారా ప్రసాద్ రాసుకున్న పేపర్లపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.

## భారత రాజ్యాంగాన్ని వక్రీకరించడం
# కఠినమైన నేరం

- భారత రాజ్యాంగాన్ని అవమానపరచడం దేశద్రోహమే.
- కల్పిత రచయిత హమారా ప్రసాద్.
- అంబేద్కర్ ఆశయాలను ఐక్య ఉద్యమాలతో సాధించుకుందాం.
- అగ్రవర్ణాల కబంధహస్తాల్లో హమారా ప్రసాద్.
- చరిత్ర రాసుకుంటే తప్పులేదుకానీ చరిత్రకారున్ని అవమానపరచడం సహించేది లేదు.
- దక్షిణ జనతా పార్టీ జాతీయ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్.








**హైదరాబాద్ జై భీమ్ న్యూస్:-**
ప్రపంచ దేశాలను ప్రభావితం చేసిన అత్యంత పరిజ్ఞానవంతులలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రదములని దక్షిణ జనతా పార్టీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అన్నారు.దేశ చరిత్రకు పునాదులు వేయడమే కాకుండా భారత దేశ రూపకల్పనను తనదైన శైలిలో లిఖించడమే కాకుండా భారతదేశం మూలాలు సమూలంగా నిలవడం కోసం కృషిచేసిన అత్యుత్తమ మహానుభావులని కొనియాడారు.భారత రాజ్యాంగ పిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పిత నాయకుడు దేశ హిందూ వ్యతిరేకి ఏర్పాటు కాదు అంటూ అంబేద్కర్ ఔన్నత్యాన్ని ఆయన వ్యక్తిత్వాన్ని ఆయన రాసిన రాజ్యాంగ విలువల్ని కించపరిచే విధంగా వక్రీకరించే విధంగా దేశంలో ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో దళితుల ఆరాధ్య దైవము 145 కోట్ల దేశ ప్రజల ఆత్మయైన రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ చరిత్రను రాజ్యాంగ నిర్మాతల అభిప్రాయాలకు భిన్నంగా కల్పిత నాయకుడు అంటూ వరాశ్రమ కుల ధర్మాన్ని అంటరానితనాన్ని పెంచి పోషిస్తున్న సనాతన ధర్మం పేరుతో హమారా ప్రసాద్ అంబేద్కర్ పై అనుచిత టైటిల్తో పుస్తకాన్ని రాయడాన్ని దాన్ని ఈనెల 18న వేలాది మంది ప్రజలతో అడ్డుకుంటామని రక్షణ జనతా పార్టీ జాతీయ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం ఇందిరా పార్కులు అంబేద్కర్ కల్పిత నాయకుడు అంటూ రాసిన పుస్తకానికి వ్యతిరేకంగా నిర్వహించబడిన నిరసన ప్రదర్శనలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ సపోర్ట్ చేసి ద్రవిడస్థానం వ్యతిరేకించిన బాబాసాహెబ్ అంబేద్కర్ నిజమైన జాతీయవాదని జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను వ్యతిరేకించిన అంబేద్కర్ అన్ని రాష్ట్రాలకు సమానమైన హక్కుల కోసం పోరాటం చేసి గత 80 ఏళ్లుగా 145 కోట్ల ప్రజల స్వేచ్ఛ స్వతంత్రము సౌభాదృత్వము సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయము ప్రతి పౌరుడు పొందే విధంగా ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని రచించి పాకిస్తాన్ లాగా దేశం ఇచ్చింది కాకుండా ప్రజలందరినీ ఒక్కటిగా రాజ్యాంగం ద్వారా ఒకటిగా చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ ఆయన హిందూ వ్యతిరేకి కాదని హిందూ మతంలోని కుల వ్యవస్థ అంటరానితనం వర్ణవివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తాను హిందువుగా పుట్టాను గాని హిందువుగా మరణించారని కోట్లాది రూపాయలు ఆయనకు ఆఫర్ చేసినప్పటికీ ఇస్లాం క్రైస్తవ మతంలోకి పోకుండా హిందూ మతంలో భాగమైన బౌద్ధ మతాన్ని మాత్రమే అంబేద్కర్ స్వీకరించారని ఆయన ఇట్లా ఎందుకు వ్యతిరేకి అవుతాడని స్పష్టం చేశారు. ఒకవేళ ముస్లింలు పాకిస్తాన్ దేశంగా విడిపోకుండా భారత దేశంలో ఉంటే భారత్ ఎప్పుడూ పది ముక్కలయ్యేదని అప్పుడు సనాతన ధర్మం సంక నాకి పోయేదని ఆయన విమర్శించారు.దేశాన్ని సమైక్యంగా సమానత్వ దిశగా నిలిపిన భారత రాజ్యాంగం దాని రూపకర్త బాబా సాహెబ్ అంబేద్కర్ జాతీయవాద వ్యతిరేకవాది ఎలా అవుతాడని సూటిగా నిలదీశారు. దేశంలోని ప్రజల అందరికీ సమానమైన హక్కులు కల్పించడం ద్వారా 145 కోట్ల మంది భారత ప్రజల్ని ఒకటిగా ఉంచిన నిజమైన సమైక్యవాది నిజమైన జాతీయవాది నిజమైన హిందూ వాది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అందుకే ఆయనపై అనుచిత వాక్యాలు ఆయన వ్యక్తిత్వాన్ని బంగపరిచే విధంగా కల్పిత నాయకుడు అంటూ రాసిన పుస్తకాన్ని ప్రతి దళిత మహిళ పాత చెప్పులతో సత్కరించడానికి ఈనెల18న చలో హైదరాబాద్కు పిలుపునిస్తున్నామని అమర ప్రసాద్ టైటిల్ మార్చుకుంటే మంచిదని లేకుంటే యుద్ధమే అని ఆయన హెచ్చరించారు. అక్కడ ఏమి జరిగినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని ఎందుకంటే ఆ పుస్తకాన్ని నిషేధించకుండా కనీసం హమాం ప్రసాద్ అరెస్టు చేయకుండా బిజెపి ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎంపి నాయకులు మట్టి ప్రసాద్ ప్రముఖ అంబేద్కరిస్టు దేవత శ్రీనివాస్ డిబిఎఫ్ నాయకులు శంకర్ అనేక దళిత సంఘాలు దళిత ఉద్యమకారులు కుల వివక్షత వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు స్కైలాబ్ బాబు తదితరులు హాజరై శాంతియుత నిరసనలో పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# ఈఈఈ విభాగంలో ఘనంగా ఇంజినీర్స్ డే వేడుకలు

**- నూతన ఆవిష్కరణలు, సృజనాత్మక ఆలోచనలపై విద్యార్థులు దృష్టి సారించాలి**

**హన్మకొండ,15 సెప్టెంబర్(జై భీమ్ న్యూస్)**
కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో ఇంజినీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. రమణ, విభాగాధిపతి డా. కె. సుమలత అధ్యాపకులు, విద్యార్థులకు ఇంజినీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. రమణ, విభాగాధిపతి డా. కె. సుమలత మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు నూతన ఆవిష్కరణలు, సృజనాత్మక ఆలోచనలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తరగతి గదుల్లో పొందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని కేవలం విద్యకు పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే ఆచరణాత్మక పరిష్కారాల రూపకల్పనకు వినియోగించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత కాలంలో సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ రంగంలో నూతన ఆవిష్కరణలు, సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. ముఖ్యంగా విద్యుత్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో చోటుచేసుకుంటున్న ఆధునిక మార్పులను విద్యార్థులు అధ్యయనం చేసి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తమ సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. దేశ అభివృద్ధిలో ఇంజినీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, విద్యార్థులు తమ ప్రతిభను సమాజం, దేశ ప్రగతికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుకోవాలని వారు ఆకాంక్షించారు. నూతన




ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావడం ద్వారా ప్రజలకు ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఇంజినీర్స్ డే సందర్భంగా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనలు, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించేలా పలు కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ఇంజినీరింగ్ రంగంలో తమ ప్రతిభను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని అధ్యాపకులు సూచించారు.

# రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి




**- అక్టోబర్ 4న జిల్లా మేనేజింగ్ కమిటీ ఎన్నికలు**
**- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**ములుగు, 15 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**
భారత రెడ్‌క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలను నిబంధనలకు అనుగుణంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలను అక్టోబర్ 4న నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, నిర్ణీత కాలపట్టిక ప్రకారం ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన సభ్యులందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, ఓటర్ల జాబితా పరిశీలన నుంచి నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికల అధికారిగా ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ధర్మ నాయక్‌ను, ఎన్నికల పరిశీలకుడిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎం. సంపత్‌రావును నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 19న తుది ఓటర్ల జాబితాతో పాటు ఎన్నికల ప్రకటన విడుదల చేయనున్నారు. సెప్టెంబర్ 24న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. ఒక్కో నామినేషన్‌కు తిరిగి చెల్లించని డిపాజిట్‌గా రూ.10 వేలు చెల్లించాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 25న నామినేషన్ల పరిశీలన, సెప్టెంబర్ 26న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ నిర్వహిస్తారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నారు. అవసరమైతే అక్టోబర్ 4న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అనంతరం అదే రోజు సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఎన్నికల ఫలితాల అనంతరం జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడి ఎన్నికలను కూడా అదేరోజు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బోంఖడే హేమంత్ సహదేవరావు వెల్లడించారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్

**హన్మకొండ, 15 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ మంగళవారం నియోజకవర్గ పరిధిలో పర్యటించి ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించడంతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించారు. వర్ధన్నపేట నియోజకవర్గం, హసన్‌పర్తి మండలం అర్వపల్లి గ్రామానికి చెందిన కం దాల వెంకటేష్ తండ్రి కొమురమల్లు ఇటీవల మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లిన అరూరి రమేష్, కొమురమల్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల ను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడి కుటుంబానికి ధైర్యం చెప్పి, ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జిడబ్ల్యుఎంసి) 3వ డివిజన్ పరిధిలోని అరెపల్లి గ్రామానికి చెందిన సానిటరీ ఇన్‌స్పెక్టర్ పౌడాల సురేష్ ఇటీవల మృతి చెందడంతో ఆయన నివాసానికి వెళ్లారు. సురేష్ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించా రు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, క్లిష్ట సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు. అదేవిధంగా అరెపల్లి గ్రామానికి చెందిన తాటికొండ కుమారస్వామి అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు. అవసరమైన సమయంలో అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో 13 డివిజన్ల ఫోరం మాజీ అధ్యక్షులు నేరెళ్ల రాజు, పిఎసిఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ, 2వ డివిజన్ మాజీ అధ్యక్షులు గండు అశోక్, మైనారిటీ నాయకులు షేక్ ఉస్మాన్, ఆదమ్, సురేష్, నాగేశ్వరరావు తదితర ముఖ్య నాయకులు అరూరి రమేష్ వెంట ఉన్నారు.

## తెలంగాణ అభివృద్ధిలో ఆగా ఖాన్ ఫౌండేషన్ మరింత సహకరించాలి

మొదటిపేజీ తరువాయి

నిమిషాల దూరంలో నిర్మించే ఈ నగరాన్ని పూర్తిగా నెట్-జీరో సిటీగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. సింగపూర్‌కు చెందిన సంస్థ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోందని, ఇందులో సుమారు 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అమెజాన్ వంటి సంస్థలు ఇప్పటికే ఫ్యూచర్ సిటీలో తమ కార్యకలాపాలను ప్రారంభించాయని గుర్తుచేశారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే లక్ష్యం తో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. ఇటీవల బ్రిటన్, అమెరి కా పర్యటనల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రపంచస్థాయి విశ్వవిద్యా లయాలతో చేసుకున్న ఒప్పందాల గురించి ముఖ్యమంత్రి సలహాదా రు కె. రామకృష్ణారావు సమావేశంలో ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎకు వివరించారు. హార్వర్డ్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో పాటు ఇతర అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు హైదరా బాద్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు అంగీకరించి నట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీలో ఆగా ఖాన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా కోరారు. తెలంగాణలో విద్యా రంగ అభివృద్ధికి ఫౌండేషన్ మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పర్యాటక రంగంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ పాత్రను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణీ ప్రసాద్ గుర్తుచేస్తూ, రాష్ట్రంలోని వారసత్వ, పర్యాటక రంగాల అభివృద్ధికి భవిష్యత్తులో మరింత సహకారం అందించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, వారసత్వ పరిరక్షణ, విద్య, వైద్య, పర్యాటక రంగాల్లో ఫౌండేషన్ భాగస్వామ్యం మరింత విస్తరించాలనే ఆకాంక్ష ఈ సమావేశంలో వ్యక్తమైంది. సమావేశంలో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, పలువురు ఉన్నతాధికారులు, ఆగా ఖాన్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ పేదల పాలిట వరం

- అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు
- 65వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేదునూరి సునీల్



**హన్మకొండ, 15 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్‌ఎఫ్) ఎంతో భరోసానిస్తోందని 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేదునూరి సునీల్ అన్నారు. ప్రజా పాలనలో భాగంగా 65వ డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను లబ్ధిదారులు మందల భాస్కర్‌రెడ్డి, కొండం చిట్టిరెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా నేదునూరి సునీల్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఆపద సమయంలో ప్రభుత్వ సహాయం పేద కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరట కల్పిస్తోందన్నారు. 65వ డివిజన్ పరిధిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి వాటి ప్రయోజనాలు అందేలా తన వంతు కృషి చేస్తానని సునీల్ హామీ ఇచ్చారు. అర్హులైన ప్రజలు ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి సహకరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో పనిచేయడం పార్టీ శ్రేణుల బాధ్యత అని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పేదలు, బలహీన వర్గాలు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులైన కుటుంబాలకు అందించేందుకు ప్రతి కార్యకర్త చొరవ చూపాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని నేదునూరి సునీల్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమానికి సంబంధించిన చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీపై నేదునూరి సునీల్ విమర్శలు చేశారు. గత పదేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రజలు మరిచిపోలేదని అన్నారు. గత పాలనలో జరిగిన నష్టానికి ప్రజలు ఇప్పటికే తగిన సమాధానం ఇచ్చారని, అయినప్పటికీ రాజకీయంగా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వాస్తవాలను వివరించాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జిడబ్ల్యూఎంసి) ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని నేదునూరి సునీల్ పిలుపునిచ్చారు. డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కని విధంగా కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోద్దిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు కొండం రణధీర్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు భాషబోయిన కుమారస్వామి, బీసీ సెల్ అధ్యక్షుడు బైరగాని రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నేదునూరి శ్రీనివాస్, గోలి శ్రీధర్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. సీఎంఆర్ ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి, సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే

**వృద్ధాప్యం ఎవరికీ శాపంగా మారకూడదు**

**కాజీపేట, 15 సెప్టెంబర్,(జై భీమ్ న్యూస్)**

వృద్ధుల పోషణ, రక్షణ చట్టంపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కాజీపేటలోని సహృదయ వృద్ధాశ్రమంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నేరెళ్ల వెంకట హైమ పూజిత, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు సభ్యురాలు, అనురాగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులను ఆత్మీయంగా పలకరించారు. అనంతరం వృద్ధుల పోషణ, రక్షణ చట్టం, ట్రిబ్యునల్ బెంచ్ పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నేరెళ్ల వెంకట హైమ పూజిత, డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని స్పష్టం చేశారు. వృద్ధులకు ట్రిబ్యునల్ బెంచ్ ఒక వరం వంటిదని, వృద్ధులు ఎలాంటి సమస్యలు లేదా వేధింపులు ఎదుర్కొన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లేదా ట్రిబ్యునల్‌ను సంప్రదించాలని సూచించారు. వృద్ధులను వేధించినా, నిర్లక్ష్యం చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు తమ జీవనకాలంలో తమ అవసరాలకు సరిపడే ఆస్తిని తమ వద్దే ఉంచుకోవాలని, మొత్తం ఆస్తిని పిల్లలకు ముందుగానే పంచకుండా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. తదనంతరం ఆస్తి వారసత్వం సక్రమంగా జరిగేలా వీలునామా రాసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రుల బాధ్యతలను నిర్వర్తించేందుకు ఇష్టపడని పిల్లలకు వారి ఆస్తిపై హక్కు కోరే నైతిక హక్కు లేదని వారు పేర్కొన్నారు.

వృద్ధులను గౌరవించడం, ప్రేమించడం మన సంస్కారానికి నిదర్శనమన్నారు. తల్లిదండ్రులను ప్రేమించకుండా, వారిని ఇబ్బందులకు గురిచేసే వారు ఎంతటి సంపన్నులైనా విలువలేని జీవితాన్ని గడుపుతున్నట్లేనని వ్యాఖ్యానించారు.




వృద్ధాప్యం ఎవరికీ శాపంగా మారకూడదని, ప్రతి వృద్ధుడికి గౌరవం, భద్రత, ఆత్మీయత అందేలా సమాజం బాధ్యతగా వ్యవహరించాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రవి, సంస్థ నిర్వాహకులు యాకూబి, శ్రీకాంత్, వృద్ధాశ్రమంలోని వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనాలు..

- 125 మంది రైతులకు ఎన్ఎంఎన్ఎఫ్ శిక్షణ

**హసన్‌పర్తి, 15 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను దశలవారీగా అలవర్చుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర సూచించారు. నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ఎంఎన్ఎఫ్) పథకం కింద హసన్‌పర్తి మండలం మడిపల్లి రైతు వేదికలో జయగిరి, లక్నవరం, మడిపల్లి రెవెన్యూ గ్రామాలకు చెందిన 125 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి అడ్లూరి అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర పాల్గొని ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యత, అవసరం, ప్రయోజనాలను రైతులకు వివరించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి స్థానికంగా లభించే సహజ వనరులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు. తక్కువ పెట్టుబడితో స్థిరమైన వ్యవసాయాన్ని కొనసాగించేందుకు ప్రకృతి వ్యవసాయం దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు సాగులో పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు తమకు అందుబాటులో ఉన్న సహజ వనరులను వినియోగించుకుంటూ క్రమంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల వైపు మారాలని సూచించారు. రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణ అందించేందుకు వ్యవసాయ శాఖ సహకరిస్తుందని తెలిపారు. ఎన్ఎంఎన్ఎఫ్ పథకం ఉద్దేశాలను సద్వినియోగం చేసుకొని రైతులు తమ పొలాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరణలో పెట్టాలని కోరారు. ఎడిఎ ఆదిరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పశువుల ఎరువు, పంట అవశేషాలు, వేప వంటి స్థానికంగా లభించే సహజ వనరులను వినియోగించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం వల్ల నేలలో జీవపదార్థం పెరగడంతో పాటు సూక్ష్మజీవుల కార్యకలాపాలు మెరుగుపడి నేల ఆరోగ్యం కాపాడబడుతుందని వివరించారు. “తక్కువ ఖర్చుతో ఆరోగ్యకరమైన నేల.. నాణ్యమైన పంట.. రైతుకు మెరుగైన ఆదాయం” అనే లక్ష్యంతో రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని దశలవారీగా చేపట్టాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి అడ్లూరి అనురాధ మాట్లాడుతూ హసన్‌పర్తి మండలంలోని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జయగిరి, లక్నవరం, మడిపల్లి గ్రామాలకు చెందిన 125 మంది రైతులను శిక్షణకు ఎంపిక చేసి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, సహజ ఎరువులు, సహజ పురుగుమందుల తయారీ, వినియోగంపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. రైతులు శిక్షణలో నేర్చుకున్న పద్ధతులను తమ పొలాల్లో ఆచరణలో పెట్టి సాగు ఖర్చులను తగ్గించుకోవాలని కోరారు. రైతులకు వ్యవసాయ శాఖ తరఫున అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో 15 సంవత్సరాల అనుభవం కలిగిన రిసోర్స్ పర్సన్ హుస్సేన్ రైతులకు ఆచరణాత్మక శిక్షణ అందించారు. ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే సేంద్రీయ ఎరువులు, సహజ పురుగుమందుల తయారీ, వినియోగ విధానాలను వివరించారు.

ఆయన స్వయంగా తయారు చేసిన నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, పంచగవ్య, వావిలాకు కషాయం, అగ్నాస్త్రం, వేస్ట్ డీకంపోజర్, దశపర్ణి కషాయం తదితర సహజ ద్రావణాల తయారీ విధానాన్ని రైతులకు ప్రదర్శన ద్వారా వివరించారు. వాటిని పంటలపై ఎప్పుడు, ఏ విధంగా ఉపయోగించాలి, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరి ంచారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను కేవలం శిక్షణ కార్యక్ర మాలకే పరిమితం చేయకుండా రైతులు తమ పొలాల్లో ఆచరణలోకి తీసుకురావాలని అధికారులు సూచిం చారు. స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను ఉపయో గించుకోవడం ద్వారా బయటి నుంచి కొనుగోలు చేసే వ్యవసాయ ఇన్‌పుట్‌లపై ఆధారపడటాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. అనంతరం ఎన్ఎంఎన్ఎఫ్ పథకం కింద ఎంపికైన జయగిరి, లక్నవరం, మడిపల్లి గ్రామాలకు చెందిన 125 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర పంపిణీ చేశారు. రైతులు శిక్షణలో నేర్చుకున్న పద్ధతులను తమ పొలాల్లో అమలు చేసి ప్రకృతి వ్యవసాయం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని అధికారులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, ఎడిఎ ఆదిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి అడ్లూరి అనురాధ, ఏఈవో సుమన్, మడిపల్లి గ్రామ సర్పంచ్ రంజిత్, జయగిరి సీఆర్‌పీ రమ్య, మడిపల్లి సీఆర్‌పీ రవళితో పాటు జయగిరి, లక్నవరం, మడిపల్లి గ్రామాలకు చెందిన 125 మంది రైతులు పాల్గొన్నారు.







## భద్రకాళి ఆలయంలో మల్లన్న పాదయాత్రకు

# టీఆర్‌పీ నేతల పూజలు

**వరంగల్, 15 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న చేపట్టనున్న పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ హనుమకొండలోని ప్రసిద్ధ శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సెప్టెంబర్ 17 నుంచి ప్రారంభం కానున్న తీన్మార్ మల్లన్న పాదయాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా కొనసాగాలని కోరుతూ అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి పల్లె బోయిన అశోక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రజల్లో చైతన్యం కల్పించడమే తీన్మార్ మల్లన్న చేపడుతున్న పాదయాత్ర ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ పాదయాత్రకు ప్రజల నుంచి పూర్తి మద్దతు లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. పాదయాత్ర విజయవంతంగా కొనసాగాలని భద్రకాళి అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పోలు రాజు, రాష్ట్ర కార్యదర్శి కడారి శ్రీనివాస్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పూజారి సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్ట రాజు, ఉపాధ్యక్షులు బాల్నే జగన్ మోహన్, ముడిదే శ్రీనివాస్, గ్రేటర్ వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భద్రకాళి రమణ, వరంగల్ జిల్లా అధ్యక్షులు పెండేల సంపత్, మహిళా అధ్యక్షురాలు బాల్నే లక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాధిక, మాధవి, రమణ, రజిత, అనిల్, నవీన్, రమేష్, పరమేశ్వర్, ఫర్హాత్, నహీదా, మహమ్మద్ ఇర్ఫాన్, స్వామి, రాజేష్, సంజీవ్, అశోక్ తదితరులు, వివిధ మండలాల అధ్యక్షులు, టీఆర్‌పీ నాయకులు పాల్గొన్నారు.

## మావోయిస్టు డివిజన్ కమిటీ సభ్యురాలు

# నక్కా సుశీల రాణి లొంగుబాటు



**నిజామాబాద్, 15 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు డివిజన్ కమిటీ సభ్యురాలు నక్కా సుశీల రాణి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఎదుట లొంగిపోయారు. పోలీసు శాఖ చేపట్టిన నిరంతర నిఘా, వ్యూహాత్మక చర్యలు, లొంగుబాటు--పునరావాస విధానాల ఫలితంగా మావోయిస్టు ఉద్యమం తెలంగాణలో గణనీయంగా బలహీనపడిందని పోలీసు అధికారులు తెలిపారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబి), గ్రేహౌండ్స్, జిల్లా పోలీసుల సమన్వయంతో కొనసాగుతున్న చర్యల ఫలితంగా 2026లో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 266 మంది అజ్ఞాత మావోయిస్టులు హింసామార్గాన్ని వీడి పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు అధికారులు వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు కేంద్ర కమిటీ సభ్యులు, 12 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక ప్రాంతీయ కమిటీ సభ్యుడు, 25 మంది డివిజనల్ కమిటీ కార్యదర్శులు/సభ్యులు ఉన్నారని పోలీసులు తెలిపారు. అదేవిధంగా 94 మంది ఏరియా కమిటీ సభ్యులు, 131 మంది సాధారణ మావోయిస్టులు లొంగిపోయినట్లు వెల్లడించారు. దీంతో మావో యిస్టు పార్టీ నెట్‌వర్క్ అగ్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు తీవ్రంగా దెబ్బతిన్నదని పోలీసులు పేర్కొన్నారు. నక్కా సుశీల రాణి లొంగుబాటు తాజా పరిణామంగా నిలిచిందని, తెలంగాణలో మావో యిస్టు కార్యకలాపాలపై పోలీసు శాఖ సాధించిన విజయాల్లో ఇది మరో కీలక ఘట్టమని అధికారులు పేర్కొన్నారు. నిరంతర నిఘా, సమన్వయంతో కూడిన ఆపరేషన్లు, ప్రభుత్వ పునరావాస విధానంపై అవగాహన కల్పించడం వంటి చర్యలు లొంగుబాట్లకు దోహదపడు తున్నాయని తెలిపారు. ఇదిలా ఉండగా, ప్రస్తుతం తెలంగాణకు చెందినవారిగా గుర్తించబడుతున్న ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు (గణపతి), జడె రత్నబాయి (సుజాత), వార్త శేఖర్ (మంగు) అనే ముగ్గురు నేతలు మాత్రమే ఇతర రాష్ట్రాల్లో అజ్ఞాతంలో ఉన్నారని పోలీసులు వెల్లడించారు. సుశీల రాణి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీ తెలంగాణలో మరింత బలహీనపడిందని పోలీసు అధికారులు తెలిపారు. అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా హింసామార్గాన్ని విడిచిపెట్టి ప్రభుత్వం అమలు చేస్తున్న లొంగుబాటు, పునరావాస విధానాన్ని సద్వినియోగం చేసుకుని సాధారణ జనజీవన స్రవంతిలో కలవాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

# కిట్స్‌లో ఘనంగా 59వ ఇంజినీర్స్ డే వేడుకలు

**- సుస్థిర, సాంకేతికంగా సార్వభౌమ భారత నిర్మాణంలో ఇంజినీర్లదే కీలక పాత్ర**

**వరంగల్, 15 సెప్టెంబర్ జై భీమ్ న్యూస్**

కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యూ) క్యాంపస్‌లోని సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో 59వ ఇంజినీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కిట్స్ వరంగల్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగం, ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) వరంగల్ లోకల్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో "సుస్థిర మరియు సాంకేతికంగా సార్వభౌమ భారతదేశం కోసం ఇంజినీరింగ్ నైపుణ్యం" అనే అంశంపై సాంకేతిక ప్రసంగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ భారతీయ ఇంజినీర్, భారతరత్న పురస్కార గ్రహీత సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ఐటీ వరంగల్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ మహేశ్వరపు సైదులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంలో మాతృభాషలో సాంకేతిక, శాస్త్రీయ అంశాలపై అవగాహన కల్పించడం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఇంజినీరింగ్‌లో రూపకల్పన, ప్రణాళికకు పాఠ్య పుస్తక జ్ఞానంతో పాటు ఆచరణాత్మక పరిజ్ఞానం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు తమ వినూత్న ఆలోచనలు, జ్ఞానాన్ని సమాజానికి అందించారని, వారి సేవలను స్మరించుకోవడం యువతకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. యువ ఇంజినీర్లు జ్ఞానం, నైపుణ్యం, అవగాహనతో పాటు తమ వృత్తి పట్ల అభిరుచి, లక్ష్యం, సరైన వైఖరిని పెంపొందించుకోవాలని సూచించారు. సెమినార్‌కు గౌరవ అతిథిగా హాజరైన ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ ఎల్. ఆంజనేయులు (ఎఫ్ఐఈ), ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) వరంగల్ లోకల్ సెంటర్ చైర్మన్ మాట్లాడుతూ విజ్ఞానశాస్త్రం విషయాలను తెలుసుకోవడం గురించి అయితే, ఇంజినీరింగ్ అనేది ఆ జ్ఞానాన్ని ఆచరణలో పెట్టడం గురించి అని పేర్కొన్నారు. నిజమైన ఇంజినీరింగ్ విద్య విద్యార్థుల కలలను సాకారం చేసేందుకు దోహదపడుతుందని అన్నారు. ఒక ఇంజినీర్ సమాజాన్ని సుస్థిరమైన అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వైపు నడిపించగలరని, సమాజం ఎదుర్కొంటున్న సంక్లిష్ట సమస్యలకు సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారాలు చూపగలరని తెలిపారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం, సేవలను యువ ఇంజినీర్లు స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రొఫెసర్ ఆంజనేయులు సూచించారు. వృత్తిపరమైన నైపుణ్యాలతో పాటు నైతిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో అవినీతికి తావులేకుండా పారదర్శకత, బాధ్యతతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశాన్ని సాంకేతికంగా స్వావలంబన దిశగా తీసుకెళ్లేందుకు యువ ఇంజినీర్లు నూతన ఆవిష్కరణలు, పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యను కేవలం ఉద్యోగ సాధనకు పరిమితం చేయకుండా దేశ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. సుస్థిర అభివృద్ధి, సాంకేతిక స్వావలంబన సాధించడంలో ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. విద్యార్థులు తరగతి గదిలో పొందిన జ్ఞానాన్ని ఆచరణాత్మక నైపుణ్యాలతో మేళవించి సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఈ(ఐ) వరంగల్ లోకల్ సెంటర్ గౌరవ కార్యదర్శి డాక్టర్ పి. మురళీధర్ (ఎఫ్ఐఈ), సంయుక్త గౌరవ కార్యదర్శి డాక్టర్ ఆర్. శంకరయ్య, డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ సూర నరసింహారెడ్డి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం. నరసింహారావు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పీఆర్వో డాక్టర్ డి. ప్రభాకరాచారి, సీనియర్ ప్రొఫెసర్లు, వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు డాక్టర్ బి. విజయ్‌కుమార్, డాక్టర్ జి. సునీల్‌కుమార్, సిబ్బంది, సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ విద్య, సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలు, సుస్థిర అభివృద్ధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.



# రాజమహేంద్రవరం నగర అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి



**- పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: ఎమ్మెల్సీ సోము వీర్రాజు**

**రాజమహేంద్రవరం, జై భీమ్ న్యూస్**

రాజమహేంద్రవరం నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టేందుకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు కోరారు. ఈ మేరకు ఆయన మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నగరంలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా తారక రామ నగర్‌లోని పార్క్ అభివృద్ధి అంశాన్ని ఎమ్మెల్సీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పార్క్ ప్రాంగణంలో ఉన్న వాటర్ ట్యాంక్‌ను తొలగించి, పార్క్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ అంశంపై ఇప్పటికే సమర్పించిన లేఖకు సంబంధించి ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, ప్రస్తుత పరిస్థితిపై వివరాలు తెలియజేయాలని కోరారు. అదేవిధంగా తారక రామ నగర్ నుంచి హైవే వరకు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. డ్రైనేజీ పనులకు సంబంధించిన పరిపాలనా అనుమతులు, టెండర్ ప్రక్రియ తదితర అంశాల ప్రస్తుత స్థితిని తెలుసుకుని, పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 10వ వార్డులో పార్క్ అభివృద్ధి విషయాన్ని కూడా ఎమ్మెల్సీ ప్రస్తావించారు. ఇప్పటికే సమర్పించిన వినతిపై తీసుకున్న చర్యలు, ప్రస్తుతం పనులు ఏ దశలో ఉన్నాయనే వివరాలను కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. పార్క్ అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. గాడలమ్మ నగర్‌లో రోడ్ల అభివృద్ధి, మరమ్మతులు చేపట్టాల్సిన అవసరాన్ని కూడా సోము వీర్రాజు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై గతంలో సమర్పించిన లేఖకు సంబంధించి శాంక్షన్, నిధుల లభ్యత, పనుల ప్రారంభానికి సంబంధించిన వివరాలను వెల్లడించాలని కోరారు. రహదారుల పరిస్థితి కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. నగర ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు మెరుగుపడేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు కోరారు. ఇప్పటికే సమర్పించిన వినతులు, లేఖలపై సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకుని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ కూరగంటి సతీష్ పాల్గొన్నారు.

# భూ రీసర్వేపై రైతులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



**- రైతులు తమ భూ వివరాలను పరిశీలించుకోవాలి**

**- అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి**

**వరంగల్, 15 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**

భూ రీసర్వే ప్రక్రియపై రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ, భూ రికార్డుల నమోదులో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఖిలా వరంగల్ మండలంలోని వసంతపూర్ గ్రామంలో మంగళవారం భూ రీసర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై రైతులకు రీసర్వే ప్రక్రియ, భూముల వివరాల పరిశీలన, సరిహద్దుల నిర్ధారణ, అభ్యంతరాల స్వీకరణ, సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల రీసర్వే ద్వారా భూ హక్కులు, సరిహద్దులు, విస్తీర్ణం తదితర వివరాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి పక్కాగా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను రీసర్వే సమయంలో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. భూ వివరాల్లో ఏవైనా పొరపాట్లు, అభ్యంతరాలు లేదా సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. రీసర్వే ప్రక్రియలో రైతులు అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. క్షేత్రస్థాయిలో భూముల సరిహద్దులు, విస్తీర్ణం, ఇతర వివరాలను సమగ్రంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా రికార్డుల్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు రీసర్వేకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించి, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని సూచించారు. అనంతరం వరంగల్ మండలంలోని కొత్తపేట గ్రామంలో కొనసాగుతున్న ఫీల్డ్ రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో కలిసి రీసర్వే ప్రక్రియను పరిశీలించిన ఆమె భూముల సరిహద్దులు, సర్వే వివరాల నమోదు, క్షేత్రస్థాయిలో చేపడుతున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సమక్షంలోనే రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, భూ వివరాల నమోదులో అత్యంత ఖచ్చితత్వం పాటించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రీసర్వే ద్వారా భవిష్యత్‌లో భూ వివాదాలకు అవకాశం లేకుండా స్పష్టమైన, నమ్మకమైన భూ రికార్డులను రూపొందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. కిషోర్ కుమార్, ఆర్డీవో సుమ, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, ఖిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్‌తో పాటు రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీఎం శ్రీ పాఠశాలల్లో అభివృద్ధి

# పనులు త్వరగా పూర్తి చేయాలి

**- నిధులను నిర్ణీత గడువులోగా సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హన్మకొండ, 15 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లాలోని 19 పీఎం శ్రీ పాఠశాలల్లో నిధుల వినియోగంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ 30వ తేదీ వరకు విడుదలైన నిధులు, ఇప్పటివరకు చేసిన ఖర్చులు, వివిధ ఇంటర్వెన్షన్ల కింద చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలకు విడుదలైన నిధులు ఎంత మేరకు వినియోగించారు, ఇప్పటివరకు చేపట్టిన పనులు ఏమిటి, వివిధ ఇంటర్వెన్షన్ల కింద జరుగుతున్న కార్యక్రమాల పురోగతి ఎలా ఉందనే వివరాలను కలెక్టర్ ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలలకు వివిధ ఇంటర్వెన్షన్ల కింద కేటాయించిన నిధులను నిర్ణీత గడువులోగా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించవద్దని, పనులను వేగంగా పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటర్వెన్షన్‌కు కేటాయించిన బడ్జెట్‌ను సరైన సమయంలో వినియోగించడంతో పాటు, చేపట్టిన పనులు, చేసిన ఖర్చులకు సంబంధించిన పూర్తి వివరాలతో నివేదికలను సమర్పించాలని ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. నిధుల వినియోగం, పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ మన్మోహన్, కమ్యూనిటీ మొబైలైజింగ్ కోఆర్డినేటర్ సుమాదేవి, లింగ సమానత్వ కోఆర్డినేటర్ సునీత, జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



### టీపీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్లు పూర్తి చేసిన

# మహేష్ కుమార్ గౌడ్

**– ఎర్రబెల్లి స్వర్ణ ఘన సత్కారం.. హృదయపూర్వక శుభాకాంక్షలు**

**హైదరాబాద్, 15 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడిగా రెండేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి శాలువాతో సత్కరించిన ఎర్రబెల్లి స్వర్ణ.. ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమైందని, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపారని కొనియాడారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి టీపీసీసీ అధ్యక్షుడి స్థాయికి ఎదిగిన ఆయన రాజకీయ ప్రస్థానం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని అన్నారు.పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై పోరాటంలో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని తెలిపారు. మహిళా కాంగ్రెస్ తరపున మహేష్ కుమార్ గౌడ్‌కు ఎల్లప్పుడూ పూర్తి సహకారం, మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరిన్ని విజయాలు సాధించాలని, మహేష్ కుమార్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఎర్రబెల్లి స్వర్ణ ఆకాంక్షించారు.

## టీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం ప్రపంచ అధ్యక్షుడిగా కొరబోయిన విజయ్‌కుమార్

**వరంగల్, 15 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

ఆస్ట్రేలియాలో నివసిస్తున్న వరంగల్‌కు చెందిన కొరబోయిన విజయ్‌కుమార్‌ను టీఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగం ప్రపంచ అధ్యక్షుడిగా నియమించారు. పార్టీ సంస్థాగత విస్తరణలో భాగంగా వివిధ విభాగాలకు నూతన బాధ్యతలను పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించగా, అందులో భాగంగా విజయ్‌కుమార్‌కు ఎన్ఆర్ఐ విభాగం ప్రపంచ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.

**ప్రవాస తెలంగాణ ప్రజలతో అనుసంధానానికి ప్రాధాన్యం**

ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో నివసిస్తున్న ప్రవాస తెలంగాణ ప్రజలను పార్టీతో అనుసంధానం చేయడంతో పాటు, తెలంగాణ అభివృద్ధి, సంస్కృతి, సంక్షేమ అంశాలను ప్రవాస భారతీయుల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని విజయ్‌కుమార్ తెలిపారు. ఎన్ఆర్ఐ విభాగాన్ని మరింత బలోపేతం చేసి, అంతర్జాతీయ స్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

**కవితకు కృతజ్ఞతలు**

తనపై నమ్మకం ఉంచి ఎన్ఆర్ఐ విభాగం ప్రపంచ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు విజయ్‌కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని అన్నారు.

**విజయ్‌కుమార్‌కు సుమన్ పటేల్ అభినందనలు**

విజయ్‌కుమార్ నియామకంపై తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకుడు బండారి సుమన్ పటేల్ హర్షం వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియా నుంచి పార్టీ ఎన్ఆర్ఐ విభాగం ప్రపంచ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం వరంగల్‌కు గర్వకారణమని పేర్కొన్నారు. కొత్త బాధ్యతల్లో విజయ్‌కుమార్ విజయవంతంగా రాణించి, ప్రవాస తెలంగాణ ప్రజలను పార్టీతో మరింత బలంగా అనుసంధానం చేయాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## డ్రంకెన్ డ్రైవ్‌పై పోలీసుల కొరడా..

**-9 మందికి రూ.8,600 జరిమానా**

**వరంగల్, 15 సెప్టెంబర్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై వరంగల్ ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం నిర్వహించిన డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 9 మందిని పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి ఐపీఎస్, అదనపు డీసీపీ ఆర్. ప్రభాకర్‌రావు, ఏసీపీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. తనిఖీల్లో పట్టుబడిన 9 మందిని 3 స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ 2 క్లాస్ కోర్టు, వరంగల్ మేజిస్ట్రేట్ శ్రీ అంకేశ్వరపు కమలాకర్ ఎదుట హాజరుపరిచారు. కేసులను విచారించిన మేజిస్ట్రేట్ 9 మంది వాహనదారులకు కలిపి రూ.8,600 జరిమానా విధించినట్లు వరం గల్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, డ్రంకెన్ డ్రైవింగ్‌కు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. వాహనదారులు మద్యం సేవించిన అనంతరం వాహనాలు నడపకుండా ప్రజా రవాణా లేదా ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని సూచిం చారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిరంతరం కొనసాగిస్తామని పోలీసులు స్పష్టం చేశారు. వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. సుజాత ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

### కేయూలో ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో

# ఘనంగా ఇంజినీర్స్ డే వేడుకలు

**కేయూ క్యాంపస్, 15 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ (యూసీ ఈటీ డబ్ల్యూ)లో భారతరత్న సర్ మోక్ష గుం డం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజినీర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ సర్కిల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ డి. రాజిన్ కుమార్ మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ విద్యార్థులు క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యం, కష్టపడి పనిచేసే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. యూపీఎస్సీ, టీజీపీఎస్సీ, టీజీ జెన్‌కో, టీజీ ఎన్‌పీడీసీఎల్ వంటి ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్నత ఉద్యోగాలను లక్ష్యంగా చేసుకుని విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని అన్నారు. సర్ ఎం. విశ్వేశ్వరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో ఇంజినీర్లు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. బిక్షాలు మాట్లాడుతూ.. విద్యతో



పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభ్యసించి, సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేందుకు కళాశాల తరపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.అకాడమిక్ కోఆర్డినేటర్ డా. టి. అర్చన మాట్లాడుతూ.. విద్యా ప్రగతితో పాటు నైపుణ్యాభివృద్ధి, కమ్యూనికేషన్ స్కిల్స్, ఉద్యోగ పోటీ పరీక్షలకు సన్నద్ధతపై విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈఈఈ విభాగం ఇన్‌చార్జి శ్రీ వెంకటేష్ తూర్పాటి మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ రంగంలో మహిళల పాత్ర రోజురోజుకూ పెరుగుతోందని అన్నారు. విద్యార్థినులు సాంకేతిక విద్యను సద్వినియోగం చేసుకుని మహిళా సాధికారతకు ప్రతినిధులుగా ఎదగడంతో పాటు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది సాహితి, యశస్విని,వాణిశ్రీ, కిరణ్, దీప్తి, స్వప్న, వైష్ణవి, రచన, శ్రీజ, కిషన్, శ్రీనివాస్, శ్రీ విద్య, రూసా ఫెలోస్ రమాజ్యోతి, సౌజన్య, అఖిల, నాన్-టీచింగ్ సిబ్బంది సూపరింటెండెంట్ వీరునాయక్, చాగంటి శ్రీని వాస్, తాజ్ బాబా తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడు కలను విజయవంతం చేశారు. సాంకేతిక విజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి, ప్రభుత్వ ఉద్యో గాలపై అవగాహన, నాయకత్వ లక్షణాలు, మహిళా సాధికారత, దేశసేవ పట్ల విద్యార్థుల్లోస్ఫూర్తిని నింపేలా కార్యక్రమం సాగింది.

# గ్రామాల అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



**– కాట్రపల్లి గ్రామ సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్‌కు వినతి**

**మహబూబాబాద్,సెప్టెంబర్15,జైభీమ్ న్యూస్**

కాట్రపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి గ్రామాభివృద్ధికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) (ఎంసీపీఐ(యు)) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ కాట్రపల్లి గ్రామంలో ఏళ్లుగా సమస్యలు పరిష్కారం కాకుండా "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే" అన్న చందంగా ఉన్నాయని ఆరోపించారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా గ్రామ అభివృద్ధిలో మాత్రం ఆశించిన స్థాయిలో మార్పు కనిపించడం లేదన్నారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాట్రపల్లి--అప్పనపల్లి మధ్య ఉన్న వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని, కాట్రపల్లి--రాజన్‌పల్లి మధ్య వాగుపై కూడా హై లెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. కాట్రపల్లి ఊర చెరువుకు కెనాల్ పాయింట్ కేటాయించాలని, గ్రామంలోని ప్రతి కాలనీలో సైడ్ డ్రైనేజీ కాలువలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కాట్రపల్లి గ్రామంలో నూతనంగా ప్రారంభమైన శివ కోటేశ్వరాయ దేవాలయ నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పొట్టి మర్రి చెట్టు నుంచి బతుకమ్మ ఆట స్థలం వరకు సీసీ రోడ్డు నిర్మించాలని, శంకుస్థాపన చేసి నిలిపివేసిన మహిళా సంఘ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాట్రపల్లి గ్రామ హైస్కూల్‌లో మధ్యంతరంగా నిలిచిపోయిన మరుగుదొడ్ల మరమ్మతు పనులను చేపట్టి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని, ఆర్పనపల్లి నుంచి కాట్రపల్లి వరకు ఆర్‌అండ్‌బీ రహదారికి మరమ్మతులు చేయాలని కోరారు. గ్రామంలో ఉన్న శ్రీ సాయి బాలాజీ గ్రానైట్ పరిశ్రమను మూసివేయాలని కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి ప్రజాప్రతినిధుల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ కాట్రపల్లి గ్రామ సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమని గడ్డం నాగార్జున విమర్శించారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రభుత్వం, జిల్లా అధికారులు సానుకూలంగా పరిశీలించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎదురబోయిన యాకయ్యతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి చూపుపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

**- మొబైల్, ల్యాప్‌టాప్‌ల వినియోగాన్ని తగ్గించాలి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య**

**హసన్‌పర్తి, 15 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**

తవిద్యార్థులు కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎక్కువసేపు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, సోషల్ మీడియా వినియోగానికి దూరంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఆధ్వర్యంలో దేవన్నపేటలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు)లో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి చూపు పరీక్ష శిబిరాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ పిల్లల్లో కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థికి కంటి పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కంటి చూపు మసకబారడం, చదివేటప్పుడు ఇబ్బందులు, తలనొప్పి వంటి సమస్యలు ఉన్న విద్యార్థులను ప్రత్యేకంగా పరిశీలించి, అవసరమైతే తదుపరి వైద్య పరీక్షలు చేయించాలని తెలిపారు. అలాగే 9 నెలల నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు ప్రభుత్వం ద్వారా విటమిన్-ఏ ద్రావణాన్ని పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. విటమిన్-ఏ లోపం వల్ల వచ్చే నైట్ బ్లైండ్‌నెస్ తదితర కంటి సమస్యలను నివారించేందుకు తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించేందుకు సమతుల్య ఆహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు. కంటి ఆరోగ్యానికి ఆకుకూరలు, ఆకుపచ్చని కూరగాయలు, పోషక విలువలు కలిగిన ఆహార




పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని డాక్టర్ అప్పయ్య సూచించారు. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర డిజిటల్ పరికరాలను ఎక్కువసేపు నిరంతరంగా చూడకుండా మధ్య మధ్యలో విరామం తీసుకోవాలని తెలిపారు. సోషల్ మీడియా వినియోగాన్ని తగ్గించి, పిల్లలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరంలో విద్యార్థులకు కంటి చూపు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తదుపరి వైద్య సేవలపై సూచనలు అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్‌రెడ్డి, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మురళి, హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రామ్ భార్గవ్, డీసీఓ కె. అనిత, పాఠశాల ప్రిన్సిపల్ జ్యోత్స్న, ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారులు డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ దివ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాధవరెడ్డి, డీపీఎంఓ దేవీ సింగ్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ ప్రతాపగిరి ప్రసాద్, పీహెచ్‌సీ వంగర ఆప్తాల్మిక్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ లచ్చులు, హెల్త్ అసిస్టెంట్ నాగయ్యతో పాటు హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యం..

## కరీంనగర్‌లో స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్

**- రూ.8 కోట్ల వ్యయంతో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు**

**- సెప్టెంబర్ 16న మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభం**

**కరీంనగర్, 15 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

పాఠశాల విద్యార్థులకు పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత, పాఠశాల హాజరు, విద్యా సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్' కరీంనగర్ జిల్లాలో అమలుకు సిద్ధమైంది. తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఇంప్లిమెంటేషన్ పార్టనర్‌గా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. కరీంనగర్ మార్కెట్ యార్డులో సుమారు రూ.8 కోట్ల వ్యయంతో రోజుకు 50 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించే సామర్థ్యంతో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కిచెన్‌ను సెప్టెంబర్ 16న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించనున్నట్లు సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాడ కొండారెడ్డి తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న మొత్తం 49,025 మంది విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా పోషకాహారంతో కూడిన అల్పాహారం అందిం చనున్నారు. సైదాపూర్ మండలంలో 1,891 మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందనున్నారు. వీరిలో 848 మంది బాలికలు, 1,043 మంది బాలురు ఉన్నారు. మండల పరిధిలోని 34 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక జూనియర్ కళాశాల విద్యార్థులకు ఈ కార్యక్రమం అందుబాటులోకి రానుంది. విద్యార్థులకు ప్రతిరోజూ భిన్నమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించేలా వారపు మెనూను రూపొందించారు. సోమవారం ఇడ్లీ-సాంబార్, మంగళ వారం పూరీ-ఆలూ కుర్మా, బుధవారం దోశ-చట్నీ, గురువారం ఉప్మా-చట్నీ, శుక్రవారం మిల్లెట్ ఇడ్లీ-సాంబార్, శనివారం బోండా-చట్నీ అందించనున్నారు. అదేవిధంగా విద్యార్థులకు రోజు విడిచి రోజు పాలు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చాడ కొండారెడ్డి తెలిపారు.చిన్న వయసు నుంచే విద్యార్థులకు సమతుల్యమైన పోషకాహారం అందించడం వల్ల వారి శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పాటు లభిస్తుందని, చదువుపై ఏకాగ్రత పెరగడంతో పాటు పాఠశాల హాజరు శాతం కూడా మెరుగుపడే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్కు చాడ కొండారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండారపు శ్రీని వాస్, మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్, సొసైటీ చైర్మన్ పంతంగి రవీందర్, తిరుపతి రెడ్డి, రాజేందర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

**- కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్ పాయి**

**హన్మకొండ, సెప్టెంబర్ 15, 2026 (జై భీమ్ న్యూస్)**

కుడా పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్ పాయి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కుడా కార్యాలయంలో అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్ పాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుడా పరిధిలో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, చేపట్టాల్సిన తదుపరి చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ బస్ స్టేషన్ అభివృద్ధి, ఇన్నర్ రింగ్ రోడ్, వేయి స్తంభాల గుడి అభివృద్ధి పనులు, ఉనికి చర్ల, హనుమకొండ చౌరస్తా రీ-డెవలప్‌మెంట్, ఔటర్ రింగ్ రోడ్, ఎన్‌హెచ్ గ్రీనరీ తదితర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు ఉపయోగకరంగా ఉండే మౌలిక వసతుల అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి, పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఇప్పటికే ప్రారంభమైన పనులను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. భూ సేకరణ చేయాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి అవసరమైన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణకు సంబంధించిన సమస్యలు, పరిపాలనా అనుమతులు, ఇతర అంశాలపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అభివృద్ధి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నిర్ణీత లక్ష్యాల మేరకు పనులు పూర్తి చేయాలని అధికారులు తెలిపారు. నగర అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులను ప్రణాళికా బద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో కుడా పీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీమ్‌రావు అధికారులు పాల్గొన్నారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు స్ఫూర్తిదాయకం




**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్, 15 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

జాతీయ ఇంజినీర్స్ డే సందర్భంగా వరంగల్ జిల్లాలోని ఇంజినీర్లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకమని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, ఆధునిక సేవలు అందించడంలో ఇంజినీర్లు చేస్తున్న కృషి అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. భారతదేశ ప్రఖ్యాత ఇంజినీర్, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని జాతీయ ఇంజినీర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్‌లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ నిర్మాణంలో ఇంజినీర్లు అందిస్తున్న సేవలను కలెక్టర్ ఈ సందర్భంగా కొనియాడారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి అందించిన సాంకేతిక సేవలు, ఆయన దూరదృష్టి, క్రమశిక్షణ నేటి తరం ఇంజినీర్లకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవల అందజేతలో ఇంజినీర్లు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు జిల్లాకు చెందిన సంబంధిత శాఖల ఇంజినీర్లు, అధికారులు పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళులర్పించారు.

## ప్రజాపాలన దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**వరంగల్, సెప్టెంబర్ 15 (జై భీమ్ న్యూస్)**

సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన దినోత్సవం నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లు, కార్యక్రమాల నిర్వహణపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను ముందుగానే ప్రణాళిక చేసుకుని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. శాఖల వారీగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ వసంత, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణితో పాటు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం అండ..



**- మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు**

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, (జై భీమ్ న్యూస్)**

నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఎలాంటి అపోహలకు గురికాకుండా కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక గౌతమి లైబ్రరీలో ఏపీపీఎస్సీ, మెగా డీఎస్సీ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత, అభ్యర్థులతో ఆయన ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల నుంచి పరీక్షలకు సంబంధించిన సమస్యలు, సూచనలు, సందేహాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు పరీక్షల నిర్వహణ, ఉద్యోగ నియామకాల విషయంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరించారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేంకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటన విడుదల చేసి ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రానున్న ఏపీపీఎస్సీ గ్రూప్స్‌తో పాటు ఇతర పోటీ పరీక్షలను పారదర్శకంగా, ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా సకాలంలో నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అన్నారు. పరీక్షల నిర్వహణలో అభ్యర్థులకు పూర్తి విశ్వాసం కలిగేలా వ్యవస్థలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీ నియామక ప్రక్రియకు సంబంధించి పలు ఆరోపణలు, వివాదాస్పద అంశాలు వెలుగులోకి వచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 2018 నాటి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ల భర్తీ ప్రక్రియలో అవకతవకలు జరిగాయంటూ ఆరోపణలు ఉన్నాయని, ప్రభుత్వ స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచాల్సిన ఆన్సర్ స్క్రిప్ట్‌లను 'హైలాండ్' ప్రైవేట్ రిసార్ట్‌కు తరలించి అక్కడ ఉంచినట్లు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. సుమారు రూ.150 కోట్లకు పైగా అవినీతి జరిగిందన్న ఆరోపణలు కూడా ఉన్నాయని ఆయన ప్రస్తావించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న నియామక ప్రక్రియపై నిరుద్యోగ యువత ఎలాంటి అపోహలకు గురికావాల్సిన అవసరం లేదని ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. రాజకీయంగా విద్యార్థుల్లో భయాందోళనలు కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శిస్తూ, అభ్యర్థులు అలాంటి ప్రచారాలను పట్టించుకోకుండా తమ చదువుపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. కష్టపడి చదివి ప్రతిభ కనబరిచే మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలు లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. 'యువతకు భవిష్యత్తుపై భరోసా' కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని కోచింగ్ సెంటర్లు, కళాశాలలను సందర్శించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, సందేహాలను తెలుసుకుంటామని తెలిపారు. అభ్యర్థులు పరీక్షల షెడ్యూల్, వయోపరిమితి సడలింపు, సిలబస్, స్టడీ మెటీరియల్ లభ్యత తదితర అంశాలపై తన దృష్టికి తీసుకువచ్చిన సూచనలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. యువత అధైర్య పడకుండా లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని, నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవుడు సత్రం చైర్మన్ రెడ్డి మణిశ్వరరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్, ఆర్యపురం బ్యాంక్ డైరెక్టర్ బూడిగ రవి, మాజీ కార్పొరేటర్లు డి. పార్వతి, సుందరి, టి. బాబి తదితర స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపు ప్రక్రియ పకడ్బందీగా ఉండాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి**

**హన్మకొండ, 15 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**



ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు సకాలంలో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా తరలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి పౌర సరఫరాలు, సహకార శాఖల అధికారులతో పాటు ధాన్యం తరలింపు కాంట్రాక్టర్లను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యం తరలింపు ప్రక్రియపై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా, మిల్లులకు తరలింపు వంటి ప్రక్రియలపై అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం రవాణా చేసే ప్రతి వాహనానికి తప్పనిసరిగా జీపీఎస్ ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం తరలింపు సమయంలో ఎక్కడా జాప్యం, ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు సకాలంలో తరలించేలా వాహనాల లభ్యత, రూట్ మ్యాప్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్టోరేజ్ పాయింట్లలో ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన స్థలాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు సీజన్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం రవాణా చేసే వాహనాల డ్రైవర్లకు సంబంధించిన సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో ఉపయోగంలో లేని ఫంక్షన్ హాళ్లు, సినిమా హాళ్లను తాత్కాలిక స్టోరేజ్ పాయింట్లుగా వినియోగించుకునే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, ధాన్యం తరలింపు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మహేందర్, జిల్లా సహకార అధికారి మోహన్, సివిల్ సప్లై డీటీలు భద్రు నాయక్, నాగేంద్ర ప్రసాద్, భాస్కర్‌రెడ్డి, ధాన్యం తరలింపు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర వివరాలను నమోదు చేయాలి

**- జాతీయ డిజిటల్ పశుసంపద మిషన్ లక్ష్యాలను సాధించాలి**

**- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**


**హన్మకొండ, 15 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**



నేషనల్ డిజిటల్ లైవ్‌స్టాక్ మిషన్ (జాతీయ డిజిటల్ పశుసంపద మిషన్-- ఎన్‌డిఎల్‌ఎం)లో భాగంగా ప్రభుత్వ నిబంధనల మేరకు పశుసంపదకు సంబంధించిన సమగ్ర వివరాలను నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ద్వారా పశుపోషకులు, రైతులకు అందే ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో నేషనల్ డిజిటల్ లైవ్‌స్టాక్ మిషన్ కార్యక్రమాల అమలు తీరుపై పశుసంవర్ధక శాఖ అధికారులు, కార్యక్రమాల అమలు కమిటీ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో పశుసంవర్ధక రంగానికి సంబంధించిన వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు, నిర్దేశిత లక్ష్యాల సాధన, డిజిటల్ నమోదు ప్రక్రియపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా నేషనల్ డిజిటల్ లైవ్‌స్టాక్ మిషన్‌లో భాగంగా జిల్లాలో చేపడుతున్న పశువుల నమోదు, పశువులకు టీకాల కార్యక్రమం, రైతుల ఆధార్ అనుసంధానం, పశు వైద్యశాలల మ్యాపింగ్ తదితర అంశాలపై కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఇప్పటివరకు సాధించిన పురోగతి, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులపై సమీక్షించి, లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పశుసంవర్ధక రంగం అభివృద్ధికి అమలు చేస్తున్న వివిధ పథకాల ద్వారా అందించే ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలు, ఇతర ప్రయోజనాలు జిల్లాకు పూర్తిస్థాయిలో అందాలంటే అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం సాధించాలని అన్నారు. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పశువులకు సంబంధించిన వివరాల నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో సమగ్ర సమాచారాన్ని సేకరించి డిజిటల్ రికార్డుల్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

పెండింగ్‌లో ఉన్న వివరాల నమోదును వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. పశువుల నమోదు, టీకాల వివరాలు, రైతుల ఆధార్ అనుసంధానం, పశు వైద్యశాలల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. డిజిటల్ డేటా అందుబాటులో ఉండటం ద్వారా పశుసంవర్ధక రంగానికి సంబంధించిన ప్రభుత్వ పథకాల అమలు మరింత సమర్థవంతంగా జరిగే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. రైతులు, పశుపోషకులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా క్షేత్రస్థాయి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రాధాకిషన్, కమిటీ ప్రతినిధులు జడ్పీ సీఈవో శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, విజయ డెయిరీ డీడీ ధనరాజ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, పశు వైద్యాధికారి డాక్టర్ గోపాల్‌రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem




# మధ్యప్రాచ్యంలో ఆగని ఉద్రిక్తతలు..

**జై భీమ్ న్యూస్, బిజినెస్:**

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరగడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు భారీగా పెరిగాయి. సోమవారం బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 107 డాలర్లు దాటింది. గల్ఫ్ ప్రాంతం నుంచి చమురు సరఫరాకు అంతరాయం ఏర్పడవచ్చన్న ఆందోళనలు ఇందుకు కారణమయ్యాయి. నవంబర్ డెలివరీ బ్రెంట్ క్రూడ్ ధర 3.20 శాతం పెరిగి 107.82 డాలర్లకు చేరింది. అమెరికా బెంచ్‌మార్క్ డబ్ల్యూటీఐ అక్టోబర్ కాంట్రాక్ట్ కూడా 3.20 శాతం పెరిగి 103.20 డాలర్ల వద్దకు చేరింది.గత వారం మొదలైన ధరల పెరుగుదల సోమవారం కూడా కొనసాగింది. హర్మూజ్ జలసంధి, గల్ఫ్ ప్రాంతంలో భద్రతా పరిస్థితులపై మార్కెట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆదివారం హర్మూజ్‌లో ఓ వాణిజ్య నౌకపై దాడి జరిగింది. ఈ ఘటనలో ఒకరు చనిపోగా, ముగ్గురు గాయపడ్డారని ఇరాన్ అధికారులు తెలిపారు. డ్రోన్ దాడుల తర్వాత సౌదీ అరేబియా ఈస్ట్-వెస్ట్ పైప్‌లైన్‌ను తాత్కాలికంగా మూసివేసినట్లు సమాచారం. మరోవైపు హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లే నౌకలపై ఇరాన్ ఆంక్షలు కఠినతరం చేసింది.నౌకలు అనుమతి తీసుకుని వెళ్లాలని ఆదేశించింది. ఇరాన్ నియంత్రణను సవాల్ చేస్తూ అమెరికా కూడా ఇరాన్ తీరంపై దాడులు చేసింది. ఇరాన్, గల్ఫ్ దేశాల మధ్య జరగాల్సిన చర్చలను ఒమన్ వాయిదా వేసింది. ఆగస్టు ఆరంభంలో నమోదైన కనిష్ఠ ధరలతో పోలిస్తే బ్రెంట్ ఇప్పటికే 30 శాతానికి పైగా పెరిగింది. అమెరికా-ఇరాన్ మధ్య శాశ్వత ఒప్పందం కుదరకపోవడంతో ఆగస్టు చివర్లో మళ్లీ పోరు మొదలైంది. దాంతో చమురు సరఫరాలపై భయాలు మరింత పెరిగాయి. సౌదీ అరేబియా చమురు ఉత్పత్తి తగ్గడం కూడా మార్కెట్‌పై ప్రభావం చూపుతోంది. ఆగస్టులో రోజుకు 6.2 మిలియన్ బ్యారెళ్ల చమురు ఉత్పత్తి చేసినట్లు ఒపెక్‌కు సౌదీ తెలిపింది. 2026లో ఇదే అత్యల్ప నెలవారీ ఉత్పత్తి. జూలైతో పోలిస్తే ఉత్పత్తి 23 శాతం తగ్గింది.

# అమెరికాలో పెరిగిన ద్రవ్యోల్బణం..



**జై భీమ్ న్యూస్, బిజినెస్:**

అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు సోమవారం ఒత్తిడికి లోనయ్యాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం అంచనాలకు మించి నమోదు కావడంతో ఈ వారం ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచే అవకాశాలు బలపడ్డాయి. దీనికి తోడు ఎర్ర సముద్రంప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు ముడి చమురు ధరలను మండించ డంతో పసిడిపై మరింత ప్రతికూల ప్రభా వం పడింది. ఫ్యూచర్స్ ట్రేడిం గ్ నేర్చుకోండి. శుక్రవారం విడుదలైన గణాంకాల ప్రకారం.. అమెరికాలో ఆగస్టు నెలకు గాను కీలక ద్రవ్యో ల్బణం (ఆహారం, ఇంధన ధరలు మిన హాయి ంచి) 0.3 శాతం పెరిగింది. ఇది ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచడానికి దారితీస్తుందనే భయాలను మార్కెట్లో నిం పింది. ట్రేడర్లు ఈ నెలలో వడ్డీ రేట్ల పెంపునకు 88 శాతం అవకా శం ఉందని అంచనా వేస్తున్నారు. దాదాపు మూడేళ్ల తర్వాత ఫెడ్ వడ్డీ రేట్లను పెంచడం ఇదే తొలిసారి కానుంది. సాధారణంగా వడ్డీ రేట్లు పెరిగితే బంగారం వంటి రాబడి లేని ఆస్తులపై మదుపరులు ఆసక్తి చూపరు. ఈ అంచనాలతో స్పాట్ గోల్డ్ ధర ఔన్స్‌కు దాదాపు 4,340 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతూ 0.2 శాతం నష్టపోయింది. వెండి ధర కూడా 0.8 శాతం తగ్గి ఔన్స్‌కు 64 డాలర్లకు చేరింది. మరోవైపు మధ్య ప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ముడి చమురు ధరల పెరుగుదలకు కారణమ య్యాయి.ఎకనామిక్స్ కోర్సులు చూ డండిభారత మార్కెట్లో వినాయక చవితి సందర్భంగా ఇవాళ ఉదయం సెషన్‌లో ఎంసీఎక్స్ ట్రేడింగ్ జరగ లేదు. సాయ ంత్రం 5 గంటల నుంచి రాత్రి 11:30 గంటల వరకు మాత్రమే ట్రేడింగ్ కొనసాగుతుంది.

## భారీగా పతనమైన..

# స్టాక్ మార్కెట్..!




**జై భీమ్ న్యూస్, బిజినెస్:**

భారత స్టాక్ మార్కెట్ మంగళవారం భారీగా పతనమైంది. బీఎస్ఈ సెన్సెక్స్ 778 పాయింట్లు నష్టపోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 280 పాయింట్లు నష్టపోయింది. ఉదయం స్టాక్ మార్కెట్ లాభాల్లోనే ప్రారంభమైంది. సెన్సెక్స్ దాదాపు 400 పాయింట్లు పెరగ గా, నిఫ్టీ కూడా 100 పాయింట్లు పెరిగి ంది. సెన్సెక్స్ గరిష్టంగా 75,436.44 పా యింట్లు, కనిష్టంగా 73,994.03 పాయిం ట్లకు చేరింది.మొత్తంగా ఒక రోజులో 1,442.41 పాయింట్ల పతనాన్ని నమోదు చేసింది. చివరకు ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 777.94 పాయింట్లు (1.04 శాతం) నష్టపోయి 74, 003.82 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 279.50 పాయింట్లు (1.19 శాతం) నష్టంతో 23,118.60 వద్ద ముగిసింది. బ్రాడర్ మార్కెట్ కూడా నష్టాల్లోనే ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 468.52 పాయింట్లు (2.50 శాతం) నష్టపోగా, బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 226.73 పాయింట్లు (2.47 శాతం) నష్టపోయింది. నిఫ్టీ రియాల్టీ, నిఫ్టీ మెటల్ షేర్లు కూడా నష్టపోగా.. నిఫ్టీ ఐటీ షేర్లు మాత్రం భారీగా లాభపడ్డాయి. సెన్సెక్స్ 30 ఇండెక్స్‌లో హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ, ఇన్ఫోసిస్, హిందుస్తాన్ యునీలీవర్ షేర్లు లాభాల్లో ముగియగా.. ఇండిగో, అదానీ స్పోర్ట్స్, బీఈఎల్, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.30 శాతం పెరిగి 107 డాలర్లకు చేరింది. బంగారం ఔన్స్ ధర 4,273.11 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. రూపాయి విలువ వరుసగా ఐదో సెషన్‌లోనూ బలహీనపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 95.96గా ఉంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లు కూడా నష్టాల్లోనే ముగిశాయి.

## భారతీయ రిజర్వ్ బ్యాంకు

# రూ.3.93 లక్షల కోట్లను వెనక్కి..




**జై భీమ్ న్యూస్, బిజినెస్:**

బ్యాంకింగ్ వ్యవస్థలో పేరుకుపోయిన అదనపు ద్రవ్య లభ్యతను నియంత్రించేం దుకు ఆర్‌బీఐ మరోసారి రంగం లోకి దిగింది. తాజాగా నిర్వహించిన 'వేరియబుల్ రేట్ రివర్స్ రెపో' వేలం ద్వారా రూ. 3,93,352 కోట్లను ఆర్‌బీఐ వెనక్కి తీసుకుంది. బ్యాంకింగ్ వ్యవస్థలో అదనపు నిధులను తగ్గించి, మనీ మార్కెట్ రేట్లను రెపో రేటుకు అనుగుణంగా ఉంచడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టింది. ఈ వేలం కోసం ఆర్‌బీఐ రూ.5 లక్షల కోట్ల నోటిఫైడ్ మొత్తాన్ని ప్రకటించగా.. బ్యాంకుల నుంచి రూ.3,93,352 కోట్ల విలువైన బిడ్లు దాఖలయ్యాయి. వచ్చిన బిడ్లన్నింటినీ ఆర్‌బీఐ ఆమోదించింది. ఈ నిధులను 5.24 శాతం కటాఫ్, వెయిటెడ్ యావరేజ్ రేటుతో స్వీకరించినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది.

కాగా సెప్టెంబర్ 11 నాటికి బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్యల భ్యత సుమారు రూ.10.73 లక్షల కోట్లుగా ఉన్నట్లు అంచనాలు ఉన్నాయి.బ్యాంకులు ఇటీవల భారీగా ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ (ఎఫ్‌సీఎన్ఆర్-బీ) డిపాజిట్లను సమీకరించడమే ఈ అదనపు నగదుకు ప్రధాన కారణంగా తెలుస్తున్నది. ఈ డిపా జిట్ల ద్వారా వచ్చిన విదేశీ కరెన్సీని బ్యాం కులు ఆర్‌బీఐతో స్వాప్ చేసుకోవడంతో వాటికి పెద్ద మొత్తంలో రూపాయి ద్రవ్యం అందుబాటులోకి వచ్చింది. ఈ అదనపు ని ధులను నియంత్రించేందుకు గత నెల నుం చి ఆర్‌బీఐ వరుసగా వీఆర్‌ఆర్‌ఆర్ వేలా లను నిర్వహిస్తున్నది.వీఆర్‌ఆర్‌ఆర్ వేలంతో పాటు మరో కీలకమైన చర్యను కూడా ఆర్ బీఐ ప్రకటించింది.

అదనపు ద్రవ్యాన్ని మరి ంత సమర్థంగా నియంత్రించేందుకు ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ కింద రూ.1 లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను విక్రయిం చనుంది. మూడు విడతల్లో ఈ అమ్మకాలు జరగనున్నాయి. మొదటి విడతలో భాగంగా సెప్టెంబర్ 17న రూ.50,000 కోట్ల విలువైన సెక్యూరిటీలను విక్రయిస్తారు.ఆ తర్వాత సెప్టెంబర్ 21, 28 తేదీల్లో రూ. 25,000 కోట్ల చొప్పున రెండు విడతల్లో వేలాలు జరుగుతాయి. ఇదే నెల ఆరంభంలో నిర్వహించిన ఓవర్ నైట్ వీఆర్ఆర్ఆర్ వేలంలో కూడా ఆర్‌బీఐ రూ.3.53 లక్షల కోట్లకు పైగా నిధులను సమీకరించింది.

# మీ లాస్ట్ వర్కింగ్ డే..!

**జై భీమ్ న్యూస్, బిజినెస్:**

ప్రముఖ టెక్ సంస్థ ఒరాకిల్‌లో మరోసారి ఉద్యోగాల కోత మొదలైంది. లేఆఫ్ జా బితాలో ఉన్న సిబ్బందికి ఉదయం ఆరు గం టల నుంచే లేఆఫ్స్ మెయిల్స్ రావడం మొద లైనట్లు బిజినెస్ ఇన్‌సైడర్ వెల్లడించింది. కంపెనీ పునర్నిర్మాణ ప్రణాళి కలో భాగంగా ఈ ఉద్యోగాలు తొలగిస్తున్నట్లు పేర్కొంది. తాజా లేఆఫ్‌లో ఉద్యోగాలు కోల్పోయిన పలువురు ఉద్యోగులు తమ అనుభవాలను లింక్డ్‌ఇన్, రెడిట్, బ్లైండ్ వంటి ప్లాట్‌ఫా మ్‌లలో పంచుకున్నారు. ఈ తాజా రౌండ్‌లో ప్రభావితమైన ముగ్గురు ఉద్యోగులతో మాట్లాడినట్లు, అంతర్గతంగా ఉద్యోగులకు పంపిన నోటిఫికేషన్‌ను పరిశీలించినట్లు బిజినెస్ ఇన్‌సైడర్ తెలిపింది. అయితే తాజా లేఆఫ్స్‌లో ఎంతమంది ఉద్యోగులు ప్రభావిత మయ్యారనే విషయాన్ని ఒరాకిల్ అధికారికం గా వెల్లడించలేదు.ఇవాళ ఉదయం 6 గంటల నుంచే ఉద్యోగులకు ఒరాకిల్ సంస్థ మెయిల్స్ పంపడం ఉద్యోగుల్లో తీవ్ర కలకలం రేపింది. ఆ మెయిల్స్ ప్రారం భమైనట్లు ఉద్యోగులు తెలిపారు. ఒరాకిల్ ప్రస్తుత వ్యాపార అవసరాలను పరిగణనలోకి తీసుకుని సంస్థలో విస్తృత పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నామని, అందులో భాగంగా సంబంధిత ఉద్యోగుల పోస్టులను తొలగించినట్లు ఈమెయిల్‌లో పేర్కొన్నట్లు సమాచారం. ఉద్యోగి పనితీరు లేదా వ్యక్తిగత కారణాలను ప్రస్తావిం చకుండా.. అవవసం" ఆధారంగా ఉద్యోగాన్ని తొలగిస్తున్నట్లు మెయిల్‌లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఉద్యో గులకు వారి సేవలకు, కృషికి కృ తజ్ఞతలు తెలిపిన అనంతరం.. టెర్మినేషన్ పత్రాలపై సంతకం చేసిన తర్వాత కంపెనీ సెవరెన్స్ ప్లాన్ నిబంధనలకు లోబడి పరిహారం అందుతుందని వివరించినట్లు సమాచారం.



## ‘ఫీల్ మై లవ్’ స్పెషల్
# పోస్టర్ విడుదల!

**జై భీమ్ న్యూస్, సినిమా :**

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఏ.ఎన్. బాలాజీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తాజా చిత్రం ‘ఫీల్ మై లవ్’ నుంచి మేకర్స్ ఒక ప్రత్యేకమైన పోస్టర్‌ను విడుదల చేశారు. యువతను, కుటుంబ ప్రేక్షకులను ఒకేలా అలరించే రొమాంటిక్, కామెడీ, మరియు ఎమోషనల్ అంశాల సమాహారంగా తెరకెక్కుతున్న ఈ ఫీల్ గుడ్ చిత్రానికి హరి ప్రకాష్ ఎం దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి విడుదలైన టైటిల్ పోస్టర్ ప్రేక్షకులలో విపరీతమైన ఆసక్తిని రేకెత్తించగా, తాజాగా విడుదలైన ఈ వినాయక చవితి స్పెషల్ పోస్టర్ సినిమాపై అంచనాలను మరింత తారాస్థాయికి చేర్చింది. ఈ పోస్టర్‌లో చిత్రంలోని ప్రధాన తారాగణమంతా కనిపించడం విశేషం. ఈ చిత్రంలో ఆదిత్య భాస్కర్, ఐరా, అమ్ము అభిరామి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, వారితో పాటు మధుసుదన్ రావు, రాజయ్యప్ప, నోబెల్ జేమ్స్, ప్రియాంక తదితరులు ఇతర ముఖ్యమైన పాత్రల్లో తమ అద్భుతమైన నటనతో అలరించనున్నారు. ఈ సినిమా షూటింగ్ విషయానికి వస్తే, కేవలం కథే కాకుండా విజువల్స్ పరంగా కూడా ప్రేక్షకులకు ఒక అద్భుతమైన దృశ్యకావ్యాన్ని అందించేందుకు దర్శకుడు పలు సుందరమైన ప్రదేశాలను ఎంచుకున్నారు. చెన్నై, పుదుచ్చేరి, మున్నార్ మరియు కొడైకెనాల్ వంటి అత్యంత సుందరమైన, ఆహ్లాదకరమైన లొకేషన్లలో ఈ సినిమాలోని కీలక సన్నివేశాలను అత్యంత రిచ్‌గా తెరకెక్కించారు. ఈ లొకేషన్లు మరియు కెమెరా వర్క్ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తుంది.

సినిమా ప్రమోషన్స్ ఆడియో రిలీజ్ విషయానికి వస్తే, మేకర్స్ భారీ ప్లానింగ్‌తో ముందుకు వెళ్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఆడియో గ్రాండ్ రిలీజ్ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఆ వెంటనే రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో భారీ ఎత్తున ప్రమోషనల్ ఈవెంట్లను ప్లాన్ చేసి, ప్రేక్షకులను నేరుగా కలువనున్నారు. కేవలం ప్రాంతీయ చిత్రంగా కాకుండా, ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషలలో పాన్ ఇండియా స్థాయిలో అత్యంత భారీ వ్యయంతో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక విడుదల తేదీని (రెస్లీజ్ డేట్) చిత్ర బృందం త్వరలోనే ప్రకటించనుంది. డిక్షనరీలు శోధించండి. ఈ చిత్రానికి టెక్నికల్ నిపుణుల సపోర్ట్ చాలా స్ట్రాంగ్ గా ఉంది. ఎం.ఎస్. సతీష్ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని అందిస్తూ ప్రతి ఫ్రేమ్‌ను ఎంతో అందంగా మలుస్తున్నారు. రాజా రవివర్మ ఎస్ బాలసుబ్రహ్మణ్యన్ జి ద్వయం సంగీత దర్శకులుగా వ్యవహరిస్తూ అద్భుతమైన బాణీలను అందిస్తున్నారు. అలాగే ఎడిటర్ అజయ్ మనోజ్ తన కత్తెర పనితనంతో సినిమాను మరింత వేగంగా, ఆసక్తికరంగా మలుస్తున్నారు. పీఆర్వోగా సాయి సతీష్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నటీనటుల వివరాలకు వస్తే ఆదిత్య భాస్కర్, ఐరా, అమ్ము అభిరామి, మధుసుదన్ రావు, రాజయ్యప్ప, నోబెల్ జేమ్స్, ప్రియాంక తదితరులు నటించగా, బ్యానర్ శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్, నిర్మాత ఏ.ఎన్. బాలాజీ, దర్శకుడు హరి ప్రకాష్ ఎం అందించిన ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టించడానికి సిద్ధమవుతోంది.

## షారుఖ్ ఖాన్ ప్రభావంతోనే
# ‘ది ప్యారడైజ్’లో ఆ పాత్ర



**జై భీమ్ న్యూస్, సినిమా :**

టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం ‘ది ప్యారడైజ్’ నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో శ్రీకాంత్ ఓదెల బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్‌పై తనకున్న అభిమానాన్ని, ఆయన సినిమాల ప్రభావం తనపై ఎంత ఉందో పంచుకున్నారు. టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవి గారంటే తనకు ఎంత అభిమానమో, బాలీవుడ్‌లో షారుఖ్ ఖాన్ అంటే కూడా తనకు అంతే వీరాభిమానమని శ్రీకాంత్ ఓదెల తెలిపారు. తన బాల్యంలో హిందీ భాష సరిగ్గా రాకపోయినా, తన తల్లినో వెంటబెట్టుకుని మరీ షారుఖ్ సినిమాలు చూసేవాడినని ఆయన గుర్తుచేసుకున్నారు. షారుఖ్ ఖాన్ సినిమాల ద్వారా కలిగిన ప్రభావంతోనే తాను ‘ది ప్యారడైజ్’ చిత్రంలో ఓ ప్రత్యేక పాత్రకు ‘బిచ్చు సింగ్’ అనే పేరు పెట్టినట్లు శ్రీకాంత్ వెల్లడించారు. షారుఖ్ నటించిన సూపర్ హిట్ మూవీ ‘జోష్’ చిత్రంలోని ‘బిచ్చు గ్యాంగ్’ స్ఫూర్తితోనే ఈ పాత్రను తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు. నాని -- శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ఈ ప్రకటనతో అంచనాలు మరింత పెరిగిపోయాయి.

## అనిల్ రావిపూడి చేతుల మీదుగా
# చంద్ర సిద్ధార్థ్.. టీజర్ విడుదల!

**జై భీమ్ న్యూస్, సినిమా :**

తెలుగు సినిమా చరిత్రలో అత్యంత పొడవైన టైటిల్‌తో సరికొత్త రికార్డు సృష్టించిన వైవిధ్యమైన చిత్రం ‘ఈ పాట కోరినవారు నెమలిపాలెం నుండి రమ, జ్యోత్స్న, నందు, మురళి, కబీర్, ఢోల్ రవి మొదలగువారు’. (ఉపశీర్షిక: ఎ ఫర్‌బిడెన్ రాగ ఫ్రమ్ ఎ ఫర్‌బిడెన్ సాగా…). ‘ఆ నలుగురు’, ‘మధుమాసం’, ‘అందరి బంధువయా’ వంటి విలక్షణ చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న చంద్ర సిద్ధార్థ్ ఈ సినిమాకు కథ, స్క్రీన్ ప్లే అందిస్తూ స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. వై.వి. సత్యనారాయణ రాజు సమర్పణలో ఫిల్మోత్సవ్ పతాకంపై తెరకెక్కిన ఈ మిస్టికల్ మ్యూజికల్ థ్రిల్లర్ సినిమా సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్, హిట్ మెషీన్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను అత్యంత వైభవంగా విడుదల చేశారు. భాషా కోర్సులు నేర్చుకోండి. టీజర్ లాంచ్ చేసిన అనంతరం అనిల్ రావిపూడి మాట్లాడుతూ, ఇంత సుదీర్ఘమైన వినూత్న టైటిల్‌తో సినిమా రావడం ప్రేక్షకుల్లో ఎంతో ఆసక్తిని కలిగిస్తోందని ప్రశంసించారు. తాను గతంలో చంద్ర సిద్ధార్థ్ దర్శకత్వంలో వచ్చిన ‘మధుమాసం’ ‘హౌస్‌ఫుల్’ ‘అందరి బంధువ యా’ వంటి సినిమాలకు స్క్రిప్ట్ విభాగంలో పని చేసిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన ఎప్పుడూ అత్యంత సెన్సిబుల్ కొత్తదానంతో కూడిన కథలను ఎంచుకుంటారని కొనియాడారు. ఈ విభిన్నమైన ప్రయత్నం కూడా బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించి ప్రేక్షకులను విశేషంగా అలరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక దర్శకుడు, నిర్మాత చంద్ర సిద్ధార్థ్ మాట్లాడుతూ, తమ సినిమా టీజర్‌ను విడుదల చేసేందుకు అడిగిన వెంటనే అంగీకరించి బిజీ షెడ్యూల్‌లోనూ సమయం కేటాయించిన అనిల్ రావిపూడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టైటిల్ మరియు టీజర్‌కు వస్తున్న అద్భుతమైన స్పందన సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచిందని, ఇప్పటి వరకు తెలుగులో వచ్చిన థ్రిల్లర్ సినిమాలన్నింటికంటే ఇది చాలా డిఫరెంట్‌గా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో హర్ష హీరోగా పరిచయం అవుతుండగా, అమైరా గోస్వామి మరియు సుజనా రెడ్డి హీరోయిన్లుగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తున్నారు. వీరితో పాటు ఇనాయా సుల్తానా, రవివర్మ, అశోక్ వర్ధన్, రేఖా నిరోషా, సన్నీ, గిరి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్ సినిమా కథాంశంపై భారీ అంచనాలను క్రియేట్ చేసింది. హీరో హర్ష ఒక ఇంటికి వెళ్లి ‘నీ రేడియో కావాలి’ అని అడగడం, అక్కడ రేఖా నిరోషా ‘నేను వద్దా’ అనడం, ఆమె భర్త ఆసక్తికరంగా చూడటం వంటి సన్నివేశాలు ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి. అలాగే ప్రేయసిని షేర్ చేసుకోవాలనుకునే ప్రియుడు, పెళ్లి పీటల మీద భర్తతో పాటు మరొకరు కావాలని కోరిన భార్య వంటి బోల్డ్ అండ్ ఇంట్రెస్టింగ్ పాయింట్స్ సినిమాపై క్యూరియాసిటీని తారాస్థాయికి చేర్చాయి. ‘ఆ నలుగురు’ సినిమాతో మానవ సంబంధాలు, ఉద్వేగాలను అత్యంత బలంగా ఆవిష్కరించిన చంద్ర సిద్ధార్థ్, ఈసారి ఆధునిక థ్రిల్లర్ నేపథ్యంతో పూర్తిగా భిన్నమైన కథాకథనాలతో ఈ చిత్రాన్ని మలిచారు. సంగీతం, మానవ మెదడు మరియు ధ్వని మధ్య ఉండే సంక్లిష్టమైన సంబంధం ఈ చిత్రంలో ప్రధానాకర్షణగా నిలవనుంది. సౌండ్ థెరపీ, బ్రెయిన్ మ్యాపింగ్, మెమరీస్ గిల్ట్ వంటి సరికొత్త అంశాలను మిస్టరీ జోనర్‌తో జోడించి ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ చిత్రానికి ప్రముఖ రచయిత మదన్ కథ అందించగా, జే రెక్స్ సంగీతం సమకూరుస్తున్నారు. చంద్ర సిద్ధార్థ్ స్వయంగా పాటలు రాయగా, పులగం చిన్నారాయణ చక్కటి మాటలు అందించారు. సామ్ సుప్రీత్ సినిమాటోగ్రఫీ, బొబ్బిలి భానుప్రకాశ్ మరియు గిరిధర్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించగా, అగస్త్య మంజు, సాగర్, మహి సహ నిర్మాతలుగా వ్యవహరించారు. సెప్టెంబర్ 18న థియేటర్లలో విడుదల కాబోతున్న ఈ సంచలన చిత్రం ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని పంచడానికి సిద్ధమవుతోంది.



## అక్టోబర్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకుల
# ముందుకు ‘అనకాపల్లి’ చిత్రం!




**జై భీమ్ న్యూస్, సినిమా :**

భవ్య శ్రీ మూవీ మేకర్స్ మరియు నక్కిన నెరేటివ్స్ పతాకాలపై అత్యంత ప్రతిష్టాత్మకం గా తెరకెక్కుతున్న రా అండ్ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘అనకాపల్లి’ సినిమా విడుద లకు సర్వం సిద్ధమైంది. అక్టోబర్ 2వ తేదీన ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో గ్రా ండ్‌గా రిలీజ్ చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రంలో నటుడిగా, నిర్మాతగా ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన, కాంద్రేగుల నాయుడు కీలక పాత్రలు పోషిస్తూ నిర్మాణ బాధ్యతలు కూడా నిర్మించారు. విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప ప్రధాన తారాగణంగా నటిస్తున్న ఈ సినిమాకు ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహించారు. కాంద్రేగుల కుమార్ రాజా కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూ, కథ స్క్రీన్‌ప్లే రూపక ల్పనలో తన వంతు సహకారం అందించారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్ మరియు పాటలు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను రాబట్టి సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చే శాయి. ముఖ్యంగా, కొద్ది రోజుల క్రితం అనకాపల్లి స్థానిక ప్రజల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ప్రీమియర్ షోకు విశేషమైన స్పందన లభించింది. సినిమా చూసిన స్థానిక ప్రజలు చిత్ర యూనిట్‌కు బ్రహ్మర థం పట్టడంతో మేకర్స్ లో జోష్ మరింత పెరిగింది. ఈ క్రమంలోనే వినాయక చవితి పండు గను పురస్కరించుకుని విడుదల చేసిన సరికొత్త రిలీజ్ డేట్ పోస్టర్ సినిమాపై క్యూరిసిటీని రెట్టింపు చేసింది. కేవలం తెలుగులోనే కాకుండా, తమిళ భాషలోనూ ఈ సినిమాను ఒకే సారి భారీ ఎత్తున విడు దల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలైన మైత్రి మూవీ డిస్ట్రిబ్యూషన్ ఎల్‌ఎల్‌పి పూర్వి డిస్ట్రిబ్యూషన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకువస్తున్నాయి. టెక్నికల్ పరంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్ర మాణాలతో తెరకెక్కింది. మాయా.వి సినిమాటోగ్రఫీ అందించగా, శ్రీకృష్ణ అట్టలూరి ఎడిటర్‌గా వ్యవహరించారు. విజయవంతమైన డైరెక్టర్ త్రినాధరావు నక్కిన అందించిన కథ, స్క్రీన్‌ప్లే ఈ సినిమాకి ప్రధాన బలంగా నిలవనుండగా, ఉదయ్ భాగవతుల అందిం చిన మాటలు ప్రత్యేక ఆకర్షణగా మారను న్నాయి. దేవ్ జండ్ సంగీతం సమకూరు స్తుండగా, అనంత శ్రీరామ్, కెకె, గణేష్ సలాది, రాంబాబు గోశాల, తేజ గొర్లె వంటి ప్రముఖులు సాహిత్యమందించారు. శేఖర్ విజె, యష్ మాస్టర్, జిత్తు మాస్టర్ కొరి యోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు.

ఈ చిత్రంలో విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్పలతో పాటు త్రినాధ రావు నక్కిన, ఇంద్రజ అబ్బర్, మహబూబ్ బాషా, శ్రీనివాస్ వడ్లమాని, కాంద్రేగు ల నాయుడు, నందిని రాయ్, సంగీత క్రిష్ తదితరులు కీలక పాత్రల్లో కని పించనున్నారు. భవ్య శ్రీ మూవీ మే కర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్లపై కాం ద్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కి న సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎగ్జి క్యూటివ్ ప్రొడ్యూసర్‌గా సెట్రామరాజు మల్లెల, ప్రొడక్షన్ డిజైనర్‌గా రఘు కులకర్ణి వ్యవహరించారు. పీఆర్‌ఓగా సాయి సతీష్ మార్కెటింగ్‌గా స్టార్ సర్కిల్ వ్యవహరిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2న బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.